


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :94 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 26 - నవంబర్- 2025

## 12 గంటల ప్రయాణం 2 గంటలకు.. తిరుపతి మీదుగా దూసుకెళ్లనున్న బుల్లెట్ రైలు




- చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు మార్గంలో మార్పు
- తిరుపతి మీదుగా నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం
- తమిళనాడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రైల్వే
- 12 గంటల ప్రయాణ సమయం 2.20 గంటలకు తగ్గదల

శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయ్

## అయోధ్యలో ప్రధాని మోదీ

- భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్న మోదీ
- అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు.



ఢిల్లి : అయోధ్యలో ఎగురవేసిన ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని భారతీయ సాంస్కృతిక పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందని వ్యాఖ్యానించారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి తీర్మానం నెరవేరినట్లు తెలిపారు. రామరాజ్య వైభవాన్ని ఈ జెండా ప్రతిబింబిస్తుందని, శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని అన్నారు. మిగతా..2లో

# నీతీశ్ కేబినెట్‌లో వారసుల హవా
# 26మంది మంత్రుల్లో 10మంది వారే

విపక్షం విమర్శలను ఎన్‌డీఏ ఎలా ఎదుర్కొంటుంది?

నీతీశ్ సర్కారులోని 10 మంది మంత్రులు రాజకీయ వారసులే

ప్రముఖ రాజకీయ కుటుంబాల నేతలకే మంత్రి పదవులు- ఎమ్మెల్యేగా గెలవకున్నా మినిస్టర్ అయిన ఉపేంద్ర కుశ్వాహా కుమారుడు- వారసత్వ రాజకీయాలపై అధికార, విపక్షాల వాగ్యుద్ధం



ఢిల్లి : రాజకీయాల్లో బంధుప్రీతికి చోటు ఇవ్వని ఆదర్శ నేత బిహార్ సీఎం నీతీశ్ కుమార్. ఆయన కుటుంబం నుంచి ఇప్పటివరకు ఒక్కరు కూడా రాజకీయాల్లోకి రాలేదు. కనీసం తన కుమారుడికి ఎలాంటి పదవిని నీతీశ్ ఇచ్చుకోలేదు. అయితే ఆయన సారథ్యంలోని బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 26 మంది మంత్రుల్లో 10 మంది రాజకీయ వారసులే. ఆర్‌జేడీ, కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయంటూ ఎన్నికల ప్రచారం సమయంలో ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ, జేడీయూ ఊదరగొట్టాయి. తీరా ఎన్నికల్లో గెలిచాక, మంత్రుల ఎంపికలో వివిధ రాజకీయ కుటుంబాల వారసులకే పెద్దపీట వేశారు. ఇంతకీ మంత్రులైన రాజకీయ వారసులు ఎవరు? రాజకీయ వారసత్వం విషయంలో విపక్షాల విమర్శలను ఎన్‌డీఏ కూటమి ఎలా ఎదుర్కొంటుంది? దీన్ని రాజకీయ పండితులు ఏ కోణంలో చూస్తున్నారు? ఈ కథనంలో చూద్దాం.

### పార్టీల వారీ లెక్క: మంత్రుల్లో రాజకీయ వారసులు

జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ సారథ్యంలోని బిహార్ సర్కారులో మొత్తం 26 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో 14 మంది బీజేపీకి, 8 మంది జేడీయూకు, ఇద్దరు ఎల్‌జేపీకి, ఒక్కొక్కరు హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) మిగతా..2లో

## ఇతర పార్టీల్లో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం




- పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామన్న జగ్గారెడ్డి
- వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా విననని వ్యాఖ్య

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

# తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు..
# ఆ మున్సిపాలిటీలన్నీ విలీనం..

- జీహెచ్‌ఎంసీ విస్తరణకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.




హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా జీహెచ్‌ఎంసీ విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్ పేట్, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్‌లు, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, దమ్మాయి గూడ, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జీగీర్, మీర్‌పేట్, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్ నగర్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు జీహెచ్‌ఎంసీలో విలీనం కాబోతున్నాయి. మరోవైపు మూడో డిస్కం ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొత్త డిస్కం పరిధిలోకి రానున్నాయి. అదేవిధంగా 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### కేబినెట్ నిర్ణతయాలివే..

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్‌ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి
# పోవాలనుకుంటున్నారు




- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

## అసెంబ్లీలో నేనే సీనియర్.. కేసీఆర్ అక్కడ ఓడిపోయారు..

మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి వరుసగా ఏడు సార్లు గెలిచానని గుర్తు చేశారు. అసెంబ్లీలో కేసీఆర్ తర్వాత తానే సీనియర్ అని చెప్పారు. అయితే.. మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి మిగతా..2లో



## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు... సీఎం చంద్రబాబు ఆమోదం

కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు

రాష్ట్రంలో 29కి చేరనున్న మొత్తం జిల్లాల సంఖ్య

కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్

మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆయన ఆమోదముద్ర వేశారు. మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, కొన్ని మార్పులతో ఈ ప్రతిపాదనలను అంగీకరించారు. మిగతా..2లో

## తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం..

డిసెంబర్ 30 నుంచి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు

సామాన్య భక్తులకు ప్రాధాన్యం.. తొలి మూడు రోజులు సర్వదర్శనానికే

వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని గణనీయంగా తగ్గించిన టీటీడీ


మొత్తం 8 లక్షల మందికి దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

నవంబర్ 27 నుంచి ఆన్‌లైన్‌లో టోకెన్ల రిజిస్ట్రేషన్




తిరుపతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త అందించింది. ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనాల తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8 వరకు మిగతా..2లో

## బుధవరం 'మాక్ అసెంబ్లీ' మంగళగిరి విద్యార్థిని అభినందించిన మంత్రి లోకేశ్



- విద్యార్థిని, కుటుంబసభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన లోకేశ్
- వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థిని కనకపుట్లమ్మ

అమరావతి : నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై స్పందిస్తారు. అందుకోసం పిల్లలకు చిన్నప్పటి నుంచి విద్యా బుద్ధులతో మిగతా..2లో

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...
# బండి సంజయ్ బంపర్ ఆఫర్

బీజేపీ సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10 లక్షల నిధులు

కరీంనగర్ ఓటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ

గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయని ఆరోపణ

తెలంగాణలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రకటన

ఎంపీ నిధులతో పాటు కేంద్ర నిధులు తీసుకొస్తానని వెల్లడి



హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంగళవారం కీలక ప్రకటన చేశారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బీజేపీ మద్దతు ఉన్న సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఆ గ్రామానికి తక్షణమే రూ.10 లక్షల అభివృద్ధి నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన వెంటనే బండి సంజయ్ ఈ ఆఫర్ ప్రకటించడం గమనార్హం. "మీ గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఎలాంటి జాప్యం లేకుండా, సాకులు చెప్పకుండా ఆ గ్రామానికి నేరుగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తా" అని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా తన వద్ద ఎంపీ నిధులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే సీఎస్ఆర్ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు తీసుకొచ్చి విద్య, వైద్య రంగాల్లో ఖర్చు చేశామని గుర్తుచేశారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి పంచాయతీల అభివృద్ధికి పాటుపడతానని ఆయన వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వాలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ మాటలు నమ్మి కరీంనగర్ పరిధిలో 70 గ్రామాలు బీఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయని అన్నారు. ఐదేళ్లు గడిచినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ కూడా ఇలాంటి హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ రెండు పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ మద్దతుదారులు గెలిస్తే కొత్త నిధులు రావని,

## ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు




- దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

## మొదటి పేజి తరువాయి

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు... బండి సంజయ్ బంపర్ ఆఫర్

కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా పక్కదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా, రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, తెలంగాణలో 12,728 సర్పంచ్, 1,12,242 వార్డు సభ్యుల పదవులకు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. ఈ ఎన్నికల్లో 1.66 కోట్ల మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

### ఏపీలో కొత్తగా 3 జిల్లాలు... సీఎం చంద్రబాబు ఆమోదం

దీంతో రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి చేరనుంది. కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు ఏర్పడనున్నాయి. పోలవరం జిల్లాకు రంపచోడవరం కేంద్రంగా ఉండనుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలతో పాటు, రెవెన్యూ వ్యవస్థలోనూ కీలక మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం అంగీకరించారు.

కొత్త రెవెన్యూ డివిజన్లు ఇవే:
నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)
అద్దంకి (ప్రకాశం జిల్లా)
పీలేరు (మదనపల్లె జిల్లా)
బనగానపల్లె (నంద్యాల జిల్లా)
మడకశిర (సత్యసాయి జిల్లా)

అదేవిధంగా, కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు కూడా అనుమతి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రుల కమిటీ ఈ సిఫార్సులు చేసింది. త్వరలోనే ఈ కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రక్రియను ప్రారంభించి, కార్యాలయాలు, అధికారుల నియామకంపై దృష్టి సారించనున్నారు.

### ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

అమరావతి : రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, వాయుగుండంగా మారి రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పంట నష్టం జరగకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వరి కోతలు పూర్తిచేసిన రైతులు, తమ ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతులు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సముద్రం అలజడిగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని ఆదేశించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

### తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం..

మొత్తం 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వారాల ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చని టీటీడీ తెలిపింది. ఈసారి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ టీటీడీ పలు కీలక మార్పులు చేసింది. దర్శనాల్లో భాగంగా మొదటి మూడు రోజులను (డిసెంబర్ 30, 31, జనవరి 1) పూర్తిగా సర్వదర్శన భక్తులకే కేటాయించారు. ఈ మూడు రోజులకు గాను 1.88 లక్షల సర్వదర్శన టోకెన్లను ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నారు. ఈ మూడు రోజుల్లో మొత్తం 1.88 లక్షల టోకెన్లు ద్వారా ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నారు. ఇందుకోసం నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగనుండగా, డిసెంబర్ 2 నుంచి టోకెన్లు అందుబాటులో ఉంటాయి. మిగిలిన ఏడు రోజుల్లో (జనవరి 2 నుంచి 8 వరకు) ప్రతిరోజూ 15,000 సర్వదర్శన టోకెన్లు, 1,000 శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శన టోకెన్లు జారీ చేయనున్నట్లు అధికారులు వివరించారు. సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయించేందుకు వీలుగా వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని గణనీయంగా తగ్గించారు. మొత్తం 184 గంటల దర్శన సమయంలో 164 గంటలు సర్వదర్శనానికే కేటాయించారు. తొలిరోజు వీఐపీ బ్రేక్‌ను 4 గంటల 45 నిమిషాలకు, ఇతర రోజుల్లో గరిష్ఠంగా 2 గంటలకు పరిమితం చేశారు. ఈ పది రోజుల్లో సుమారు 8 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకోవచ్చని టీటీడీ భావిస్తోంది. భక్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే టోకెన్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

### రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు

హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు. తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికి న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

### 12 గంటల ప్రయాణం 2 గంటలకు.. తిరుపతి మీదుగా దూసుకెళ్లనున్న బుల్లెట్ రైలు

చెన్నై-హైదరాబాద్ మధ్య ప్రతిపాదించిన బుల్లెట్ రైలు ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ రైలును తిరుపతి మీదుగా నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రణాళికలు ఖరారు చేసి, సవరించిన నివేదికను తమిళనాడు ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదికకు సూత్రప్రాయ ఆమోదం లభిస్తే, త్వరలోనే భూసేకరణ పనులు ప్రారంభం కానున్నాయి. తొలుత చెన్నై నుంచి గూడూరు మీదుగా హైదరాబాద్‌కు ఈ బుల్లెట్ రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. అయితే, ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి మీదుగా ప్రాజెక్టును అమలు చేయాలని తమిళనాడు ప్రభుత్వం రైల్వేకు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే అధికారులు మార్గంలో మార్పులు చేసి, తుది నివేదికను సమర్పించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు కోసం ఒక్క తమిళనాడులోనే 223.44 హెక్టార్ల భూమి అవసరమని అక్కడి ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ 'రైట్స్' నివేదిక ఇచ్చింది. చెన్నై సెంట్రల్, మీంజూరు వద్ద మరో స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 778 కిలోమీటర్ల దూరంలోని చెన్నై-హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం 12 గంటలుగా ఉన్న ప్రయాణం కేవలం 2 గంటల 20 నిమిషాలకు పరిమితం అవుతుందని అధికారులు చెబుతున్నారు. దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుల పనులు వేగవంతంగా సాగుతున్నాయి. 2027 నాటికి సూరత్‌లో తొలి బుల్లెట్ రైలును నడపాలని లక్ష్యంగా పెట్టుకోగా, దక్షిణాదిలో చెన్నై-బెంగళూరు-మైసూరు మార్గంలోనూ భూసర్వే జరుగుతోంది.

### ఇతర పార్టీల్లో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం: జగ్గారెడ్డి

అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఇతర పార్టీల మద్దతుతో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము చేర్చుకోబోమని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయనని అన్నారు. భార్య నిర్మలను అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపుతానని తెలిపారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయం మారదని స్పష్టం చేశారు. తాను ఎన్నికల బరిలో ఉండనని తేల్చిచెప్పారు. కాగా, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు, నోటిఫికేషన్ ఈ సాయంత్రం విడుదల కానుంది. 31 జిల్లాల్లోని 545 గ్రామీణ మండలాల్లోని 12,760 పంచాయతీలు, 1,13,534 వార్డుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ

## రాయలసీమ రైతుల అభివృద్ధికి రూ.40 వేల కోట్లు - 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు

**మొదటి పేజి తరువాయి**

అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. ఈ పథకంలో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లు లాంటి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు 40 వేల కోట్ల రూపాయలతో ప్రణాళిక అమలు చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ : ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సీఎం చర్చించారు. నీతి ఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు వంటి అంశాలపై చర్చించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలని స్పష్టం చేశారు. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సాధారణ పంటల కంటే భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుందన్నారు.



అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించినప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయని చెప్పారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలని దిశానిర్దేశం చేశారు. హార్టికల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలని ఆదేశించారు. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలని తేల్చిచెప్పారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుందని వెల్లడించారు. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులు : ముఖ్యమైన 18 ఉద్యాన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేయగలగాలని, అక్కడి నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుందన్నారు. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతంలో మిగిలిన ప్రాంతాలను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు మంచి రహదారులు వచ్చాయన్న సీఎం, మారుమూల ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రహదారులు రావాలని, తద్వారా మార్కెటింగ్ మెరుగుపడుతుందన్నారు. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టనున్నట్లు వివరించారు. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. అరటి, చీనీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మ లాంటి వివిధ ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల రాయలసీమలో భూగర్భ జలాలు మెరుగుపడ్డాయని

## బుధవరం 'మాక్ అసెంబ్లీ' – మంగళగిరి విద్యార్థిని అభినందించిన మంత్రి లోకేశ్

**మొదటి పేజి తరువాయి**

పాటుగా సమాజంతో ఎలా నడుచుకోవాలి అనే అంశాలు పాఠశాలల్లో నేర్పిస్తారు. అలా మంచి లక్షణాలు అలవరుచుకున్న పిల్లలు మంచి పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారు. వివిధ రంగాల్లో తమ సేవలు అందిస్తూ దేశాన్ని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తారు. అందుకోసమే పిల్లలో రాజకీయాలపై అవగాహన కల్పిస్తూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించేందుకు రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో పిల్లలతో మాక్ అసెంబ్లీని నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకుడిలా మారి మాక్ అసెంబ్లీ నిర్వహిస్తారు. ఈ చర్చల్లో రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం ఎలాంటి సంఘటనలు జరుగుతున్నాయనే అంశాన్ని చూపించే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పిస్తూ ఓ వర్గం విద్యార్థులు మాట్లాడగా, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై మరో వర్గం విద్యార్థులు మాట్లాడుతారు. ఈ సందర్భంగా జరిగే చర్చలు అచ్చం అసెంబ్లీని తలపించే విధంగా ఉంటాయి. మంత్రి నారా లోకేశ్ అభినందనలు : అమరావతిలో నవంబరు 26న నిర్వహించే విద్యార్థుల మాక్ అసెంబ్లీ పోటీల్లో మంగళగిరి విద్యార్థిని శ్రీకనకపుట్లమ్మ ఎంపికైంది. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఉండవల్లి నివాసానికి సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని ఆయన మాట్లాడారు. 8వ తరగతి చదువుతున్న శ్రీకనకపుట్లమ్మ వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచేందుకు కృషి చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని చెప్పారు. వారిని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సొంత కుటుంబంలా మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గం తన కుటుంబంలా మారిపోయిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటీపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్?లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి లోకేశ్



ఆకాంక్షించారు. మంత్రిని కలవడం పట్ల విద్యార్థిని కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. రేపు విద్యార్థుల మాక్ అసెంబ్లీ : అమరావతిలో బుధవారం (నవంబర్ 26)న నిర్వహించనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీ, రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ కసరత్తును పూర్తి చేసింది. అక్టోబరు 21, 22 తేదీల్లో పాఠశాల స్థాయిలో 6-8 తరగతుల విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించింది. వీరిలో ఆరుగురు చొప్పున మండల స్థాయిలో అక్టోబరు 24, 25 నిర్వహించే పోటీలకు ఎంపిక అయ్యారు. అనంతరం మండల స్థాయి నుంచి ఆరుగురు చొప్పున అదే నెల 29, 30 తేదీల్లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. చివరికి నియోజకవర్గాల నుంచి రాష్ట్ర స్థాయి విద్యార్థుల అసెంబ్లీ పోటీలకు 175 మందిని ఎంపిక అయ్యారు. నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యేలా విద్యార్థులను ఎంపిక చేసి, అమరావతికి తీసుకొస్తారు. రేపు (బుధవారం) శాసనసభలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తారు.

## శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయ్ - అయోధ్యలో ప్రధాని మోదీ

**మొదటి పేజి తరువాయి**

అసత్యంపై చివరికి సత్యం విజయం సాధిస్తుంది అనడానికి ఈ పవిత్ర జెండా నిదర్శనంగా నిలుస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. దేశం, ప్రపంచం రామమయంగా మారిందని అన్నారు. ఈ మహోన్నత సందర్భంలో రామభక్తులను, రామమందిర నిర్మాణంలో సాయం చేసిన వారందరినీ అభినందిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతాయని అప్పటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మోదీ అన్నారు. "శతాబ్దాల నాటి గాయాలకు ఇవాళ ఉపశమనం లభించింది. ఐదు శతాబ్దాలుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ధర్మధ్వజంపై ఉన్న కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీక. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచింది. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. రామాలయ నిర్మాణ యజ్ఞానికి ఇవాళ పూర్ణాహుతి. ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదు. ఈ ధర్మధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నం. ఈ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుంది. ఈ ధర్మధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెప్తుంది. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నాం. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం వస్తుంది. కోట్లాది మంది రామభక్తుల కల ఇవాళ సాకారమైంది. రామమందిర నిర్మాణానికి సహకరించిన అందరికి నమస్కరిస్తున్నా"

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

"మనచుట్టూ కొందరు బానిస భావజాలం ఉన్నవారు ఉన్నారు. బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. బానిస భావజాలం ఉన్న వ్యక్తుల నుంచి విముక్తి పొందాలి. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు భారత్. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెప్తోంది. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని బానిస భావజాలం ఉన్నవారు చెబుతున్నారు. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుంది. అయోధ్య రాముడిని ఇప్పటికే 45 కోట్ల మంది దర్శించుకున్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెప్తుంది. రాముడు కులం చూడడు, భక్తి మాత్రమే చూస్తాడు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడికి బేధభావాలు ఉండవు. క్షమాగుణాన్ని మించిన గొప్ప గుణం మరొకటి లేదు." ప్రధాని మోదీ అన్నారు.

**'అయోధ్యలో ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభం'**

మరోవైపు అయోధ్యలో ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభమని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు.



రామభక్తులకు ఇది ఎంతో శుభదినమని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణంతో అయోధ్యకు అనుసంధానం పెరిగిందన్నారు. అయోధ్య బాలరాముడి గర్భగుడిపై కషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీకి, ఉత్తర్‌ప్రదేశ్ ప్రజల తరఫున యోగి అదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. అయోధ్య నగరం కోసం ప్రత్యేకంగా సోలార్ ప్లాంట్ల నిర్మాణం జరిగిందని విద్యుత్‌లో స్వయం సమృద్ధి సాధించిందని యోగి ఆదిత్యనాథ్ వివరించారు. "మర్యాద పురుషోత్తముడు శ్రీరామ భగవానుడి భవ్య మందిరంపై ధ్వజారోహణం ఒక యజ్ఞం పరిపూర్ణమవడమే కాదు ఒక కొత్త యుగానికి శుభారంభం. ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేసేందుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఉత్తరప్రదేశ్ ప్రజలు, రామ భక్తులందరి తరపున అభినందనలు తెలపడానికి సంతోషిస్తున్నాను." అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

## తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. ఆ మున్సిపాలిటీలన్నీ విలీనం..

**మొదటి పేజి తరువాయి**

2. రాష్ట్రంలో ఇప్పుడున్న రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి. 3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేళ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాపై కేబినెట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్ విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. 4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. 5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది. 6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీకి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకుని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 7. హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14,725 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించి.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్‌తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది. 8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 10. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీలతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

## నీతీశ్ కేబినెట్‌లో వారసుల హవా- 26మంది మంత్రుల్లో 10మంది వారే

పార్టీలకు చెందినవారు. ఈ మంత్రుల్లో పది మంది పలు ప్రముఖ రాజకీయ కుటుంబాలకు చెందినవారు. ఈ పది మందిలో నలుగురు బీజేపీకి, నలుగురు జేడీయూకు, ఒకరు హెచ్ఏఎంకు, ఒకరు ఆర్ఎల్ఎంకు చెందిన ఎమ్మెల్యేలు. అంటే రాజకీయ వారసత్వం కలిగిన మంత్రుల్లో అత్యధికులు బీజేపీ, జేడీయూలకు చెందినవారే. సీఎం నీతీశ్ వ్యక్తిగతంగా తన కుటుంబం నుంచి ఎవరినీ ప్రమోట్ చేయడం లేదు. కానీ తన పార్టీ (జేడీయూ) తరఫున రాజకీయ వారసత్వం కలిగిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చారు. బీజేపీ కూడా అదే పనిచేసింది.

సామ్రాట్ చౌదరి – ఉప ముఖ్యమంత్రి

బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరి వరుసగా రెండోసారి బిహార్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి కూడా ఆయనే. సామ్రాట్ చౌదరి తండ్రి పేరు శకుని చౌదరి. 1985 నుంచి 2015 మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సమతా పార్టీ, ఆర్‌జేడీ, హిందుస్తానీ అవామ్ మోర్చాల నుంచి శకుని చౌదరి ఎన్నికయ్యారు. ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రివర్గంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా శకుని చౌదరి పనిచేశారు. సమతా పార్టీ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. శకుని చౌదరి సతీమణి, సామ్రాట్ చౌదరి తల్లి పార్వతీదేవి కూడా తారాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి మూడేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019లోనే బీజేపీలో శకుని చౌదరి జాయిన్ అయ్యారు. ఈ నేపథ్యంలో 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ హోదాలో బిహార్ ఉప ముఖ్యమంత్రి పదవిని సామ్రాట్ చౌదరి పొందారు. ఈసారి సొంత జిల్లా ముంగేర్‌లోని తారాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు.

విజయ్ కుమార్ చౌదరి – జలవనరుల శాఖ మంత్రి

జేడీయూ సీనియర్ నేత విజయ్ కుమార్ చౌదరి 2010 నుంచి నీతీశ్ కుమార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. విజయ్ తండ్రి జగదీశ్ ప్రసాద్ చౌదరి సీనియర్ కాంగ్రెస్ నేత. విజయ్ కుమార్ చౌదరి రాజకీయ కెరీర్ కూడా కాంగ్రెస్‌లోనే మొదలైంది. ఆ పార్టీ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారు. అనంతరం జేడీయూలో చేరి, తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం విజయ్ చౌదరి జలవనరుల శాఖ, భవన నిర్మాణ శాఖ

## ఐటిడిఏ పిఓ ని కలిసిన అడ్వకేట్ పంద్రం శంకర్



**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పట్నాపూర్ ఆశ్రమ పాఠశాల యందు ఖాళీగా ఉన్న, ఇంగ్లీష్, తెలుగు, సాంఘిక శాస్త్రం, ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే, ఉపాధ్యాయులను ఇవ్వాలని న్యాయవాది పంద్రం శంకర్ ఉట్నూర్ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి యూవరాజ్ మార్మాట్ కి వినతి పత్రనీ సమర్పించడం జరిగింది. స్కూల్ ప్రారంభం అయి, ఇన్ని రోజులు కావస్తున్న, టీచర్స్ లేకపోవడం వలన విద్యార్థులు, అకాడమిక్ ఇయర్ నష్టపోవడం జరుగుతుందని, అలాగే గ్రామ పంచాయతి పరిధిలో ఆదివాసీ రైతులకు త్రీపేస్ కరెంటు లైన్ కల్పించాలని కోరారు. పిఓ సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారనికి ప్రయత్నం చేస్తానని తెలపడం జరిగింది. అనంతరం నూతన ఐటిడిఏ ఇంచార్జి పిఓ గా బాధ్యతలు స్వీకరించిన యూవరాజ్ మార్మాట్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోడషం గోపాల్, సిడం రాంపాల్, ఆత్రం నాగోరావ్, ఆడేం భీంరావ్, సిడం లక్ష్మన్, కుంరం కిషన్, ఆడేం దుందేరావు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ లో దట్టమైన పొగ మంచు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం 8 గంటల వరకు పొగ మంచు దట్టంగా కమ్ముకోవడంతో ఎక్కడ చూసినా మంచు తెరలు అలుముకున్నాయి. తీవ్రమైన చలి మంచు ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పొగ మంచు కారణంగా రహదారులపై వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని ప్రజలు కోరుచున్నారు.

## ప్రతి విజేత గ్రంథాలయం నుంచే ఎదిగాడు

ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒక్కటే శరణ్యం

గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

భీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్ అన్నారు. మంగళవారం భీం హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నవాబ్పేట్ మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ,ప్రస్తుత తరంలో పుస్తకానికి అలవాటు పడాలంటే చరవాణీని పక్కన పెట్టాలని,ప్రతి విజేత గ్రంథాలయం నుంచే పునర్జన్మించాడని,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నవాబ్ పెట్ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గ్రంథాలయం, జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లకొండ గ్రామంలో గ్రంథాలయం, ఆట సామాగ్రి లింగంపల్లి గ్రామపంచాయతీలో గ్రంథాలయం, ముబారక్పూర్ ఎంపీపీ ఎస్ లో డిజిటల్ క్లాస్ రూమ్, ఫుల్ మామిడి ఎంపీపీ ఎస్ లో డిజిటల్ క్లాస్ రూమ్, ఆట సామాగ్రి అందించామని అన్నారు.ఈ సందర్భంగా వికారాబాద్ బీజేపీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బి గాలయ్య మాట్లాడుతూ,ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువొక్కటే శరణ్యం అని, గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు రమేష్ , ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక-వీడియో కాన్ఫరెన్స్ అవగాహన కార్యక్రమము..!




**అక్షర విజేత: హన్మకొండ/నడికుడా :** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన నూతన విత్తన చట్టం -2025 ముసాయిదాపై రాష్ట్రంలోని రైతు వేదికలలో ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమము జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా సబ్సిడీపై వరి,మొక్కజొన్న విత్తనాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నడికుడా రైతు వేదిక పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి పరకాల సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని సబ్సిడీ విత్తనాలను రైతులకు అందించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... నూతన విత్తన చట్టంలో విత్తనం ద్వారా రైతుకు ఏదైనా నష్టం జరిగినప్పుడు రైతుకు నష్టపరిహారం అందే విధంగా కొత్త విత్తన చట్టం ఉండాలని కోరడం జరిగింది.అదేవిధంగా వరి,మొక్కజొన్న సీడ్ కొరకు సాగు చేసే రైతులు తప్పకుండా సదరు కంపెనీ నుంచి అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించడం జరిగింది. రైతులు అప్రమత్తంగా ఉండి సదరు కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత మాత్రమే విత్తనాలు తీసుకోవాలని తెలపడం జరిగింది. అదేవిధంగా కంపెనీ వారు కూడా తిరిగి కొనుగోలు సమయంలో తప్పకుండా మార్కెట్ కు రుసుము చెల్లించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు జనగం ప్రదీప్ కుమార్,రామకృష్ణ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సామాజిక సేవ సొసైటీ సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబొడ లోని ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చైతన్య రూరల్ డెవలప్మెంట్ సామాజిక సేవ సొసైటీ సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు అన్నారు.అ సంస్థ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామములో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరై ప్రారంబించారు. అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ సామ్ గుంటి పాల్గొని శిభిరానికి హాజరైన గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆరోగ్యపరమైన పలు సలహాలు సూచనలు,ఇచ్చారు.తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. హైదర్గూడ, ఉప్పరపల్లి, అత్తాపూర్ గ్రామాల ప్రజలు సుమారు 380 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు.వీరిలో 197 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందించగా,180 మందికి ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించడమే కాకుండా మందులను కూడ ఉచితంగా అందించడం జరిగింది.ఈ క్యాంప్ కు హాజరైన గ్రామ ప్రజలకు తమ సంస్థ ద్వారా ఈసీజీ సేవలను కూడ ఉచితంగానే అందుబాటులోకి తీసుకుని వచ్చామని సంస్థ ప్రసిడెంట్ కొల్లి శ్యామ్ బాబు తెలిపారు.డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు రగడంపల్లి శ్రవణ్, విజయ్ పాల్ రెడ్డి, మలాకి,కోరని దయానంద్,భరత్ రెడ్డి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్దులూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ

59 సంఘాల మహిళలకు చీరలు

సిద్దులూరుకు వచ్చిన మొత్తం చీరలు 632

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఆడబిడ్డలకు సారె చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని సిద్ధలూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహిళా సంఘాలలోని ప్రతి మహిళకు చీర అందుతుందని వారు స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల సిద్ధులూరు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఏపీఎం ఆనంద్ సూచన మేరకు సిసి ( కమ్యూనిటీ కోఆర్డినేటర్ ) నర్సింలు, విఓఏలు సిహెచ్. కవిత, జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ నిరాటంకంగా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు పైబడిన మహిళలకు అందజేయబడతాయని స్పష్టం చేశారు. చీరలు పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండటానికి ఆధార్ కార్డు, ఫేషియల్ రికగ్నిషన్ యాప్ని సంబంధిత అధికారులు వినియోగించనున్నారని తెలిపారు. 59 మహిళా సంఘాలలోని సభ్యులకు మొత్తం 632 చీరలు పంపిణీ చేశామని చెప్పారు.

## అత్యంత క్లిష్టమైన న్యూరోసర్జరీలో మెడికవర్ అద్భుతం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అత్యంత క్లిష్టమైన న్యూరోలాజికల్ పరిస్థితి కాంప్లెక్స్ (మల్టిలోక్యులేటెడ్) హైడ్రోసెఫలస్ కారణంగా ఉత్పన్నమయ్యే బాబుల్-హెడ్ డాల్ సిండ్రోమ్ తో బాధపడుతున్న రెండేళ్ల చిన్నారికి అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తెలుసుకోగలిగినట్లుగా సాధారణ హైడ్రోసెఫలస్లో మెదడులో ద్రవం చేరతుంది. అయితే కాంప్లెక్స్ హైడ్రోసెఫలస్లో ఈ ద్రవం మెదడు గదుల మధ్య విభజిత భాగాల్లో చిక్కుకుపోవడం వల్ల తీవ్ర ఒత్తిడి, ఎదుగుదల మందగించడం, చికిత్సలో సవాళ్లు ఏర్పడతాయని వైద్యులు తెలిపారు. వైద్య పరీక్షల్లో చిన్నారికి బాబుల్-హెడ్ డాల్ సింద్రోమ్ స్పష్టమైన లక్షణాలు కనబడగా, మల్టిలోక్యులేటెడ్ హైడ్రోసెఫలస్గా నిర్ధారణ అయ్యింది. దీనిపై న్యూరోసర్జరీ బృందం అధునాతన న్యూరో-నావిగేషన్ టెక్నాలజీతో కూడిన న్యూరో-ఎండోస్కోపీ సహాయంతో మెదడులోని లోతైన విభాగాలను చేరుకుని, విడిపోయిన లోక్యులేషన్లను తొలగించి ద్రవ ప్రవాహాన్ని ఒకే మార్గంలోకి తీసుకొచ్చేలా పునర్నిర్మాణం చేసింది. దీర్ఘకాలిక నియంత్రణ కోసం ప్రోగ్రామబుల్ వీపీ షంట్ ను అమర్చినట్లు వైద్యులు వెల్లడించారు. ఆధునిక సాంకేతికత, న్యూరో అనాటమీపై దిట్టగా అవగాహన, ఖచ్చితత్వం ౦ ఇవన్నీ కలిసి శస్త్రచికిత్స విజయాన్ని సాధించాయని తెలిపారు. చిన్నారి శస్త్రచికిత్సను విజయవంతం చేయడంలో న్యూరోసర్జన్లు, అనస్తీషియా బృందం, క్రిటికల్ కేర్ వైద్యులు సమన్వయంతో పనిచేశారు. ఈ విజయవంతమైన ఆపరేషన్ తరువాత చిన్నారిలో గణనీయమైన ఆరోగ్యపరమైన పురోగతి కనిపిస్తోందని సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. రమేష్ శిఖకొల్లి తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారిలో మెరుగైన స్పందన నమోదు అయినట్లు హెచ్ఓడీ, చీఫ్ అనస్తీటిస్ట్ డా. భవాని శంకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అత్యంత క్లిష్టమైన శిశు న్యూరోసర్జరీల్లో మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ అగ్రస్థానంలో నిలుస్తోందని వైద్యవర్గాలు అభిప్రాయపడ్డాయి.

## విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

స్వంత నిధులతో విద్యార్థుల కోసం యూనిఫాంలను ఏర్పాటు చేసిన పమేన రాములు







**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి మడికట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.పమేనా రాములు తన స్వంత నిధులతో విద్యార్థుల కోసం యూనిఫాంలను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు ప్రత్యేక ఆహ్వానంతో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ,సమాజ సేవ అంటే మాటలు కాదు చర్యలు. పమేనా రాములు స్వయంగా తన సొంత నిధులతో విద్యార్థులకు యూనిఫాంలు అందించడంఅభినందనీయం. గ్రామాభివృద్ధిలో ఇలాంటి వ్యక్తులు ముందుండాలి. అని ప్రశంసించారు. పమేనా రాములు మాట్లాడుతూ,గ్రామంలోని ప్రతి విద్యార్థి విద్యలో ముందుకు సాగాలి. పిల్లలు సంతోషంగా చదువుకోవాలి అన్నదే నా అభిలాష. అందుకే నా స్వంత నిధులతో ఈ యూనిఫాంలు అందజేశా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ వెంకటేష్ గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గణపురం రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వేలం పాటలు





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని రజక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణపురం గ్రామంలో గల కొత్తపల్లి, బురకాయల గూడెం, పోచమ్మ తల్లి గుడి, వడ్డెర కాలనీ, చెంచు గూడెం కాలనీ, ఎస్సీ కాలనీలలో రజకులు కులవృత్తి చేయుటకు రజక సంఘం పెద్దమనుషులు రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా ఈ వేలంపాటలో కొత్త పల్లె ను 40 వేల రూపాయలకు రాచర్ల తిరుపతి, బుర్ర కాయలగూడాన్ని 16 వేలకు ఏన్నిండ్ల రాజయ్య, పోచమ్మ తల్లి గుడిని 20 వేలకు వైనాల భాస్కర్, వడ్డెర కాలనీ 16 వేలకు పసునూటి రాజు, చెంచు కాలనీ ఐదువేలకు పసునూటి రాజేష్, ఎస్సీ కాలనీ 17వేల రూపాయలకు పసునూటి రాజు వేలంపాటలో దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో రజక కుల సంఘం పెద్దలు సభ్యులు ఆసక్తికరంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ వేలంపాటలో గెలుపొందిన వారికి రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం అనంతరం వారికి కుల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనుషులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఏన్నిండ్ల సమ్మయ్య, పసునూటి రాజు, వైనాల భాస్కర్, నేరెళ్ల సారయ్య, సభ్యులు పసునూటి శంకర్, నేరెళ్ల శంకర్, ఏన్నిండ్ల శంకర్, పసునూటి మధు, పసునూటి పరమేష్,వంచనగిరి అశోక్, ఏన్నిండ్ల శ్రీకాంత్, రామడుగు నరేష్ ,కుమార్, కోమరాజు కాశి మల్లు కంచర్ల ఐలు, పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ రాయితీ ఋణాలు పంపిణీ

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రతి మహిళ పరకాల డైరీలో భాగస్వామ్యం కావాలి

మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి..!





**అక్షర విజేత: హన్మకొండ :** హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు.ఏట 25వేల కోట్లకు తగ్గకుండా, వడ్డే లేని రుణాలు ఇస్తూ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన 3వేల500 కోట్ల వడ్డీ సొమ్మును ఎగవేసిందన్నారు.4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కోట్లు పంపిణీ చేశామని,28880 మంది పరకాల నియోజకవర్గం మహిళలు లబ్ధి పొందారున్నారు.స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం, మహిళల స్వావలంబనను పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

## కార్మిక వ్యతిరేక ఫాసిస్టు మతతత్వ బిజెపి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి



**అక్షర విజేత, చేవెళ్ల :** మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశి పెట్టుబడి దారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయటానికి కేంద్ర ప్రభుత్వము 29 రకాల చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావము లేని లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందని తెలిపారు అదేవిధంగా పూర్తిగా నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే 8 గంటల పని విధానం పోయి దాని స్థానంలో 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని దీని ద్వారా కార్మికులకు అదనపు పని గంటల భారం పడుతుందని తెలిపారు కార్మిక వర్గమంతా ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు 29 రకాల లేబర్ కోడ్లను పునరుద్ధరించాలని లేదంటే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మహిళా సంఘం నాయకురాలు లలిత రామచంద్రయ్య పాల్గొన్నారు

## శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం..!



**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** హన్మకొండ జిల్లా శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో రైతులకు హమాలి కూలీలకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం వ్యవసాయ మార్కెట్ పరకాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు హమాలీలు నిత్యం మట్టిలో దుబ్బలో తిరుగుతూ వారి ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కష్టపడుతూ కంటి సమస్యలకు, గురవుతున్నారని తెలుసుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి శరత్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శరత్ ఐ హాస్పిటల్ లో ఉన్నటువంటి ప్రముఖ వైద్యుల బృందం కంటి పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 120 మందికి పరీక్షలు చేయగా వారిలో 5 మందికి కంటి పైన చెడు మాంసం ఉన్నట్లుగా గుర్తించారు. ఈ ఆపరేషన్ ఆరోగ్య శ్రీ పథకంలో చేయబడుతుంది. అలాగే 6 మందికి కంటిలోపలి శుక్లాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఆపరేషన్ కి అయ్యే ఖర్చులో రాయితీ కల్పించి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ గా వారితో పాటు మార్కెట్ సిబ్బంది,రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# ఈనెల 27వ తేదీన జరిగే రౌండ్ టేబుల్ సమావేశమును విజయవంతం చేయండి

### చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి

### ఉద్యమకారుల ఫోరం



**అక్షర విజేత, చేవెళ్ల :** ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపు ప్రారంభించాలని ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి అన్నారు ఈ ఈసందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను స్థానిక సంస్థల ఎన్నికల లోపు ప్రారంభించాలని జరిగే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లాలోని ఉద్యమకారులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపైన స్పష్టమైన ప్రకటన లేదు అని ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టో లో పెట్టినటువంటి అంశాలను ఆయన గుర్తు చేశారు. ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేస్తామన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నారు. జార?ండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారులకు 25వేల పెన్షన్ ప్రతినెలా కల్పిస్తామన్నారు. ఉచిత రైల్వే బస్సు సౌకర్యాలను కల్పిస్తామన్నారు పదివేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మరో పోరాటానికి ఉద్యమకారులు అందరు కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాజీవ్ గృహ కల్పలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం

### జిల్లా పరిధిలోనే శ్రీ దత్తాత్రేయుని ఆలయం

### త్రిమూర్తులు అత్రి, అనసూయ పుణ్య దంపతులకు పుత్రుని రూపమే దత్తాత్రేయుడు

### దత్తా అంటే సమర్పించిన, త్రిమూర్తులు తమనుతాము సమర్పించుకోవడం తో దత్తా అని పేరు

### శ్రీ దత్తాత్రేయుని భక్తుడైన జైదుపల్లి మురళిచే ఆలయం నిర్మాణం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** త్రిమూర్తులు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అత్రి మహర్షి, అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తాము సమర్పించుకున్నారు. కనుక అతనికి దత్తా అని పేరు వచ్చింది. ఇతడు అత్రి కుమారుడు కాబట్టి తన పేరు "ఆత్రేయ" అయింది. భారతీయ చింతనలో అత్యున్నత సారాంశమైన గురువు కంటే ఎక్కువగా కృపాస్వభావం కలిగిన దేవుడిగా గుర్తించబడుతున్నాడు. దత్తాత్రేయుడు త్రిపుర రహస్య గ్రంథకర్తగా పేరు పొందాడు, అద్వైత వేదాంతాన్ని విశదీకరించిన ఈ గ్రంథాన్ని పరశురాముడికి అంకితం చేశాడు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి తో మాట్లాడారు.

**శ్రీశ్రీశ్రీ జగద్గురు కళా గోపాల్ స్వామి మహరాజ్ బోధన**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీకి చెందిన జైదుపల్లి ఎల్లేశం, లక్ష్మి దంపతులు కుమారుడు జైదుపల్లి మురళి. తల్లిదండ్రులు దత్తాత్రేయుని భక్తులు కావడంతో వారసత్వంగా భక్తి ప్రపత్తులు జైదుపల్లి మురళి పుణికి పుచ్చుకున్నారు. జిల్లాలోనే శ్రీ దత్తాత్రేయుని ఆలయం ఎక్కడ కూడా లేకపోవడంతో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో శ్రీ దత్తాత్రేయుని ఆలయం నిర్మించుకోవాలని మనసులో సంకల్పం నిర్ణయించుకున్నారు.

**స్వామి అనుగ్రహంతో ఆలయం నిర్మాణం పనులు ప్రారంభం**

2005 సంవత్సరములో శ్రీశ్రీశ్రీ జగద్గురు కళా గోపాల స్వామి మహరాజ్ సన్నిధిలో జైదుపల్లి మురళి గురుబోధ స్వీకరించారు. నాటి నుండి నేటి వరకు నిష్ఠతో నియమ నిబంధనలతో భక్తిప్రపత్తులతో ఆరాధించి కొలిచేవారు. గురు బోధను స్వీకరించిన అనంతరం శ్రీ దత్తాత్రేయుని మహిమాన్వితమైన శక్తులు నాలో ప్రజ్వరిల్లాయి. దత్తాత్రేయుని కృప వల్లనే రాజీవ్ గృహ కల్ప కాలనీ ఏర్పడడం దైవం సంఘటనగా నాకు తోచింది. తదనంతరం నాకు రాజకీయాల్లో ప్రాధాన్యత లభించడం కూడా మహిమాన్వితమైన దత్తాత్రేయుని ప్రాశస్త్యం వసంపూర్ణంగా విశదమైంది.

**శ్రీ దత్తాత్రేయుని అనుగ్రహం లేనిదే ఏదీ సిద్ధించదు**

శ్రీ దత్తాత్రేయుని ఆలయం నిర్మాణానికి మనః సంకల్పం దృఢంగా ఉంది. జనాదరణ పొందే స్థలం సేకరణ, విగ్రహం స్థాపనకు వచ్చే అవాంతరాలు, హిందూ బంధువులు సమీకరణ వంటి ఎన్నో విషయాలు నా మదిలో మళ్ళీ మళ్ళీ పునరాలోచింపజేశాయి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనుదిరుగ కూడదని దృఢం సంకల్పం తీసుకున్నాను. జిల్లా పరిధిలోనే శ్రీ దత్తాత్రేయుని ఆలయం లేదు. ఆలయం నిర్మించేందుకు భక్తులు సహాయ సహకారం లభించేలా శ్రీ దత్తాత్రేయుడే మార్గదర్శకుడు అయ్యాడని నాకు అవగతమయ్యింది.

**దివ్యమైన సవ్యమైన ఆలయం నిర్మితం**

అన్ని సొగసులతో అంగరంగ వైభవోపేతంగా శ్రీ దత్తాత్రేయుని ఆలయం నిర్మించబడింది. ఆలయం నిర్మాణానికి మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా సహకరించిన ప్రతి భక్తునికి ఆ దత్తాత్రేయుని కృపా కటాక్షం సిద్ధించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రణమిల్లుతూ వేడుకుంటున్నాను.

**ఆలయం ప్రారంభం**

యోగీశ్వరేశ్వరులు శ్రీశ్రీశ్రీ జగద్గురు కళా గోపాల స్వామి మహరాజ్ కరకమలములతో శ్రీ దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు 2025 నవంబర్ 28 శుక్రవారం నుండి 2025 డిసెంబర్ 5 శుక్రవారం వరకు వేడుకలు జరుగుతాయని జైదుపల్లి మురళి తెలిపారు.

# కంటోన్మెంట్‌లో సమస్యల పరిష్కారమే లక్ష్యం

### వార్డ్ 3 బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బస్తీ పర్యటనలలో భాగంగా మూడో రోజు మంగళవారం వార్డు 3లోని అన్ననగర్, అంబేద్కర్ నగర్ బస్తీల్లో పర్యటించారు. పర్యటన సందర్భంగా డ్రైనేజీ, తాగునీరు, అంతర్గత రహదారులు వంటి సమస్యలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడికక్కడే అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల కొరత లేదు, అధికారులు అంచనాలు పంపితే కంటోన్మెంట్ బోర్డు నుంచి కానీ, నా ఎమ్మెల్యే నిధుల నుంచి కానీ వెంటనే మంజూరు చేయిస్తానని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయిస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజల్లోనే ఉండి సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఈ బస్తీ పర్యటనలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే స్వయంగా తమ బస్తీలోకి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ప్రతిగా ప్రజలకు సేవ చేయడం నా బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, మురళి, రాజేష్ యాదవ్, గోపి, గిరి, అజ్గర్, శ్రీనివాస్ గౌడ్, జమీల్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### విధుల్లో అలసత్వం వద్దు

### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం ఏర్పాటు

**అక్షర విజేత ఇల్లంతకుంట :** వాసుదేవ హాస్పిటల్ , అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ స్టాఫ్ తో హాజరై వచ్చిన రోగులకు ఉచిత షుగర్ ,బిపి పరీక్షలు చేసి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో 300 మంది రోగులను పరీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో షుగర్, బ్లడ్ ప్రెషర్లు మనుషులలో నివురు కప్పిన నిప్పులా ఉంటున్నాయని, 40 వయసు దాటిన వారందరూ ప్రతి సంవత్సరానికి ఒకసారి షుగర్ మరియు బీపీ పరీక్షలు పరీక్షించుకోవాలని తద్వారా భవిష్యత్తులో వారికి ఎదురయ్యే ముప్పును నివారించుకున్న వారవుతారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇల్లంతకుంటలో ఒక మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట సభ్యులను లైఫ్ మెంబర్షిప్ తీసుకోవాలని శాశ్వత ప్రాజెక్టుల రూపకల్పనచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137 లీడర్స్, ఇల్లంతకుంట అలయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అల్లాడి ఆనంద్ కుమార్ , క్లబ్ సభ్యులు, ఎస్సై అశోక్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, కొంజెర్ల మహేష్, డాక్టర్ సాయి, డాక్టర్ మేఘన, డాక్టర్ వర్ష, మామిడి రాజు, కార్తీక్, నిఖిల్, శివ, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ జిల్లా లీడర్స్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, ప్రసాద్, నాజియా, రేణుక, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది శేఖర్, మోహన్, అభి , అనుపమ, మాళవిక,తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం : జాగృతి నాయకులు వార్నింగ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వనపర్తిలో జరిగిన పర్యటనలో ప్రజలు చెప్పిన సమస్యలను మాత్రమే కవిత ప్రస్తావించారని, వాటిపై బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి అతిగా స్పందించడం ఆశ్చర్యకరమని తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధులు తీవ్రస్థాయిలో విమర్శించారు. జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాగృతి నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా జాగృతి ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు సంతలో, వనపర్తిలో ప్రజలు నిరంజన్ రెడ్డి అక్రమాలు, భూకబ్జాలపై వ్యక్తమైన అసంతృప్తిని కవితకి చెప్పారని తెలిపారు. వాటినే మీడియా ముందు చెప్పినా, వ్యక్తిగత విమర్శలు చేయలేదని స్పష్టం చేశారు. అనంతరం మరో అధికార ప్రతినిధి మనోజా గౌడ్ మాట్లాడుతూ కవితపై "లిక్కర్ రాణి" వంటి అనుచిత పదజాలాన్ని ఉపయోగించడం బతుకమ్మను అవమానించినట్లేనని తీవ్రంగా ఎద్దేవా చేశారు. బంజారా బిడ్డల భూములను తప్పుచేసి ఇతరులకు అప్పగించిన విషయంపై నిరంజన్ రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నిరంజన్ రెడ్డి భూకబ్జాలు, చెరువు శిఖంలను ఆర్-వన్ జోన్లుగా మార్చడం, చిత్రపురి కాలనీ అవినీతి వంటి అనేక అంశాలపై ప్రభుత్వం విచారణకు రావాలని డిమాండ్ చేశారు. ప్రజల్లోకి వచ్చేందుకు, ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు నిరంజన్ రెడ్డి ముందుకు రావాలని సవాల్ విసిరారు. తాము ఇష్యూ-బేస్డ్ రాజకీయాన్నే చేస్తున్నామని, ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ మహిళలు ఊరుకోరని జాగృతి హెచ్చరించింది.

# విద్యార్థులకు హెల్త్ చెకప్స్ నిర్వహించిన మెడికల్ ఆఫీసర్



**అక్షరవిజేత, పాపన్నపేట :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు మంగళవారం ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ ఝాన్సీ వైద్య పరీక్షలు-హెల్త్ చెకప్స్ నిర్వహించారు. టేక్మాల్ మండల పరిధిలోని వెంకటాపూర్, సంగ్యా తాండ, జింకొని బాయ్ తాండ, తదితర పాఠశాలలలో విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కే సంగమేశ్వర్, లత, మణిమాల వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# నూతన పుర కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నాయకులు..!



**అక్షరవిజేత :** హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో మంగళ వారం రోజు పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సోమిడి అంజయ్యని పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సంధ్బంగా వారు అయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొచ్చు చందర్ హన్మకొండ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య తాజా మాజీ కౌన్సిలర్లు జయంతి లాల్ సంతోష్ మాజీ వార్డ్ మెంబర్ ఏకు బెబ్బులి రెండో వార్డు అధ్యక్షులు టిఆర్ఎస్ బొచ్చు బిక్షపతి గడ్డం రమేష్ బిజెపి నాయకులు పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం గాంధీనగర్ గ్రామం నుండి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మామిడి రమేష్, పబ్బ రామచందర్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు బిక్షపతి యాదవ్, టిఆర్ఎస్ యూత్ నాయకులు రాజశేఖర్,పెండ్యాల శివ బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కాల్వ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొచ్చు స్వామి, మాజీ ఉపసర్పంచ్ కొండపర్తి శంకరమూర్తి ,యాదవ సంఘం అధ్యక్షులు క్రాంతి యాదవ్, సీనియర్ నాయకులు పల్లెబోయిన రాజయ్య కార్యకర్తలు కొడారి బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండపర్తి వెంకట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా విడుదల చేయగా ఈ రోజు స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23 ,కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలు , నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

## అయ్యప్ప దీక్షపై ఎస్సైకి మెమో హిందూ పోలీసులపై వివక్షా? రాజాసింగ్ ఆగ్రహం



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** అయ్యప్ప మాల వేసుకున్న కంచనబాగ్ ఎస్సైకి ఉన్నతాధికారులు మెమో జారీ చేయడంతో వివాదం చెలరేగింది. విధి నిర్వహణలో ఉన్నప్పుడు మతపరమైన కారణాలతో జుట్టు, గడ్డం పెంచుకోవడం, నల్ల దుస్తులు ధరిచడం, చెప్పులు లేకుండా డ్యూటీ చేయడం పోలీస్ రూల్స్‌కు విరుద్ధమని మెమోలో పేర్కొన్నారు. దీక్ష చేయాలనుకుంటే సెలవు తీసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. హిందూధర్మ కార్యక్రమాల సమయంలోనే పోలీసులు రూల్స్ గుర్తు చేసుకుంటారా? రంజాన్ వంటి ఇతర మతాల పండుగల సమయంలో ఇలాంటి నియంత్రణలు ఎందుకు ఉండవని ప్రశ్నించారు. ముస్లిం పోలీసులకు స్వేచ్ఛ ఎక్కువ, హిందూ పోలీసులకు మాత్రం పరిమితులా? అంటూ రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మతాల వారికీ ఒకటే నిబంధనలు వర్తించాలని, వివక్షత కుదరదని ఆయన డిమాండ్ చేశారు.

## సీఈఓ అరవింద్ కుమార్ తో టీ ఎన్ శ్రీనివాస్ భేటీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ కొత్త సీఈఓ అరవింద్ కుమార్ దివేదిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాసులు తెలిపారు. రెండో వార్డు రసూల్‌పురా ప్రాంతంలోని ప్రజా సమస్యల ను ఆయన దృష్టి కి తీసుకువెళ్లినట్లు వివరించారు. ఈ ప్రాంతాన్ని సందర్శించాలని కోరారు. ఈ సందర్భంగా సీఈఓ అరవింద్ ద్వివేది ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో ఈరోజు కళ్యాణ లక్ష్మి %ఽ% షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 41 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వారు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించవలసింది ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శంకరంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పాల్గొన్నారు

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు







ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత, గణపురం :** జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు జిల్లా ప్రజలఆకాంక్ష అనిశాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు.మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ.3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు,సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడాకృషిచేస్తున్నామన్నారు.గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వంచర్యలుతీసుకుంటుందని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

బిసిలకు 22శాతం రిజర్వేషన్ లను పట్టిష్టంగా అమలు చేయాలి

బీసీ రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచనచేసి న్యాయం చేయాలి

న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం

బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు.



**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య శ్రీ భగలాముఖి యాగమండప ప్రారంభోత్సవం!



భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ స్వరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు.!!







**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠం ఆవర ణలో నూతనంగా నిర్మించిన యాగమంటపాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు వేద పండితుడు, బగలాముఖీ ఉపాసకులు శాస్త్రుల లక్ష్మీవేంకటేశ్వర శర్మ దంపతులు సొంత నిధులతో యాగ మంటపాన్ని నిర్మించారు. మంగళవారం ఉదయం వేద పండితుడు వెంకటేశ్వర శర్మ గంగవరం నారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు ఉదయం ధ్వజారోహణము, గోపూజ, గౌరీగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, నాందీ సువర్ణాభ్యుదయికము, దేవతా ఆహ్వానము, అంకురార్పణము, పంచగవ్యప్రాశనములు, రక్షోఘ్న మంత్ర పఠనము, ఆచార్యాదిరుత్విగ్వరణము, కంకణ ధారణము, అగ్ని మథనము, యాగశాల ప్రదక్షిణ పశ్చిమదిక్పూజా పూర్వక యాగశాలాప్రవేశం, అఖండ దీప స్థాపన, నవగ్రహ వాస్తు మండపారాధన ప్రధాన దేవతాకలశ స్థాపన అగ్ని ప్రతిష్ఠ, మహాగణపతి హోమము నవగ్రహ వాస్తుమండల దేవతా మంత్ర హోమములు, ప్రధాన దేవతామంత్ర హవనము, శ్రీ బగలాముఖీ అమ్మవారి మూర్తి అగ్న్యుత్తారణ పూర్వకబింబశుద్ధి. జలాధివాసము, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, మూర్తిప్రతిష్ఠ, మహాపూజ, పూర్ణాహుతి, అవభృథము, మహానీరాజనం, అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణము, చేశారు

**హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

శివ్వంపేట మండలంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రసిద్ధ శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో జరుగుతున్న యాగశాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ భగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పబ్బ అంజయ్య రమవ్వ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం**

భగలాముఖి శక్తి పీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త జ్ఞాపకార్థం శివ్వంపేట మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత







నగర మేయర్ పునుకొల్లు నీరజ

వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్.

**అక్షర విజేత ఖమ్మం :** రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించాలి జడ్పీ సిఇఓ చందర్ నాయక్



**అక్షర విజేత బిచ్కుంద :** బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి జడ్పి సిఇఓ చందర్ నాయక్, ఐ కె పిడిపి ఎం సాయిలు ముఖ్య అతిథిగా హాజరై జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకుగాను 2 కోట్ల 76 లక్షల రూపాయల వడ్డీలేని రుణ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకొని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ కోటేశ్వర్లుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి అవసరమైన రుణాలు తీసుకుంటూ వాణిజ్య, వ్యాపార రంగాల్లో సైతం మహిళను అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించేందుకు వీలుగా మహిళలకు పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు,బస్సులను కొనుగోలు చేసి ఆర్ టిసికి అద్దెకు ఇచ్చేందుకు, మహిళా శక్తి క్యాంటీన్ లను, సోయా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం మహిళ సంఘాలకు కేటాయించి రాష్ట్రంలోని కోటి మహిళలకు కోటేశ్వర్లుగా చెయ్యాలన్న లక్ష్యం తో ప్రభుత్వం వడ్డి లేని రాయితీ రుణాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటేశ్వరులను చేయాలనే మహోన్నత లక్ష్యం తో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ విట్టల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె. శంకర్, మున్సిపల్ కమిషనర్ హయుం, రమేష్ దేశాయ్, గోపాల్ రెడ్డి, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు యోగేష్, వెంకట్ రెడ్డి, ఎపిఎం గంగారాం, రవీందర్, జగదీష్, ప్రసన్న రాణి, ఎంపిడిఓ గోపాల్ లతోపాటు మహిళా సంఘాల సభ్యులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్









దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.

**అక్షర విజేత ఖమ్మం :** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియం ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు ఖమ్మం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. డిపిఆర్ఓ గౌస్ పాషా పంపిన కళాకారుల బృందం దేశభక్తి గేయాలతో ఆకట్టుకోగా, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రదర్శించిన కోయ మరియు లంబాడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెవీలియన్ గ్రౌండ్స్ లో 150 ఆకారంలో ఎన్సిసి క్యాడెట్స్ , వారి చుట్టూ మానవహారంగా మిగతా యువత ఏర్పడి మాదకద్రవ్యాల నిర్మూలనకై నశా ముక్త్ భారత అభియాన్ ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి , డి.వై.స్.ఓ తుంబూరు సునీల్ రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా. నార్సింగి శ్రీనివాసరావు , ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె.రజని , ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరపున ఏ సి ఎం ఓ పి ఎం అర్ సి ఎల్.రాములు , హెచ్ డబ్ల్యు ఓలు నరసింహ మరియు బాలాజీ , మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భాను చందర్ , కన్వీనర్ నాయుడురాఘవరావు ,కో-కన్వీనర్ రవి రాథోడ్ , తొండపు సైదేశ్వరరావు, ఖమ్మం క్రీడా శాఖ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్ , టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి , వాలీబాల్ కోచ్ నాగరాజు , ఎన్సిసి 11టి బెటాలియన్ తరపున క్యాడెడ్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువజన సంఘాల అధ్యక్షులు సయ్యద్ షారుక్ ఇమ్రాన్, చింతమల పాపయ్య, కిషోర్ మరియు మెప్మా తరపున మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 600 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి











జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థుల నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

పదవతరగతి ప్రాక్టీస్ పరీక్షలు రాయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది.

మధిరలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్దులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగునీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ కర్రీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలెక్టర్ భోజనం చేస్తూ, విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్దులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని వివరించారు. మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు డిసిసి అధ్యక్ష పదవి పట్ల హర్షంఓ

భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు




**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయమని, ఖమ్మం డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడం బీసీ వర్గాలకు గర్వకారణం అని, ముఖ్యంగా బీసీ వర్గాలకు రాజకీయ నాయకత్వంలో గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం, భాగస్వామ్యం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూరదృష్టితో ఎన్ని అవాంతరాలేర్పడినప్పటికీ బీసీలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కల్పించడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, బీసీ జెఏసి చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య, బీసీ నాయకులు యాదాల నాగేశ్వరావు, నంద్యాల నరసింహరావు, నరేందర్, శ్రీపతి రామనాథం, సూత్రపు రాంబాబు, మండల రాకేష్, రావులపాటి శ్రీనివాస రావు, సూత్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మురళీకృష్ణ ఆలయంలో వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల నాగ్సన్ పల్లి మురళీకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మహాపడి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని అయ్యప్ప నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. అధిక సంఖ్యలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన ప్రసాదం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మెదక్ అయ్యప్ప దేవాలయ వైద్య రాజు పంతులు, హరిదాసు గురు స్వామి,గంగ లక్ష్మీపతి , ఏడుపాయల సన్నీధన గురు స్వామి కరిచర్ల రాజగౌడ్, శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడ్, నర్సింలు, సత్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి,వంశీ కృష్ణ,ప్రవీణ్ గుప్తా ఏడుపాయల అయ్యప్ప సన్నిధాన స్వాములు, పెద్ద సంఖ్యలోఅయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి సర్వసభ్య సమావేశం..







**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ మహానగర్ పాలన సంస్థ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మేయర్ విజయలక్ష్మి తెలిపారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కార్పోరేటర్ లు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులుపాల్గొన్నారు. గ్రేటట్ పరిదిలోకి మరిన్ని మున్సిపాల్టీ లు తీసుకువచ్చేల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సర్వ సభ్య సమావేశం ఆనందం వ్యక్తంచేసింది. ప్రతి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాహించాలని నిర్ణయం చేశారు. ఈ సమావేశంలో కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల కార్పొరేటర్స్, 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మూడు దశల్లో పోలింగ్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఆచరణ నియమావళి అమల్లోకి వచ్చింది. మూడు విడతల్లో జరగనున్న ఈ ఎన్నికల్లో మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. మొదటి విడతకు నామినేషన్లు నవంబర్ 27 నుండి, రెండో విడతకు నవంబర్ 30 నుండి, మూడో విడతకు డిసెంబర్ 3 నుండి స్వీకరించనున్నట్లు తెలిపారు. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.

# మున్సిపల్ లో మహిళా సంఘాల అధికారుల కొరకు ఎదురుచూపులు

బ్యాంకులలో నూతన లోన్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం: మహిళా సంఘాలు




**అక్షర విజేత :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాల అధికారులు లేక మహిళా సంఘాల సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ ఏర్పడక ముందు ఐకెపి అధికారుల ఆధ్వర్యంలో మహిళా సంఘాలు పనిచేసేవి. మున్సిపల్ ఏర్పడిన తర్వాత బిచ్కుంద మున్సిపల్ పరిధిలోని గోపన్ పల్లి, కందర్ పల్లి,దల్తాపూర్ మహిళా సంఘాల కొరకు నూతన అధికారులు రావాల్సి ఉంది. కానీ మున్సిపల్ ఏర్పడి చాలా నెలలు అయినా ఇప్పటివరకు అధికారులు రాలేదు. దీంతో మహిళా సంఘాల సభ్యులు నూతనంగా బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలంటే అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మున్సిపల్ కార్యాలయం చుట్టూ రోజు తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘం అధికారులను తొందరగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# మళ్ళీ అర్ధాంతరంగా ఆగిన రోడ్డు విస్తరణ పనులు

దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

తొందరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు ఆగ్రహం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కేంద్రంలో నిర్మిస్తున్న నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు మళ్లీ అర్ధాంతరంగా మధ్యలో ఆగిపోయాయి. గత 18 నెలలుగా కొనసాగుతున్న పనులు సగం వరకు కూడా పూర్తికాలేదు. రోడ్డుపై వస్తున్న విపరీతమైన దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరంగా పనులు కొనసాగించకపోవడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పనులు ప్రారంభించి కొద్దిరోజులు మాత్రమే పనులు చేస్తున్నారని ఆ తర్వాత ఆపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తయ్యేంతవరకు కొనసాగించాలని వారు కోరుతున్నారు.

# ఉద్యోగుల పెన్షన్ మంజూరులో అవినీతి అక్రమాలను నిరోధించాలి



**అక్షరవిజేత మహబూబాబాద్ :** డిటిఓ జిల్లా ట్రెజరీ అధికారికి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024మార్చి తర్వాత పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు గత20 మాసాల నుండి ప్రభుత్వం వద్ద నుండి ఎలాంటి బకాయిలు రావడం లేదు,కానీ పెన్షన్ మంజూరి బకాయిల విషయంలో కార్యాలయ సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడి మానసిక వేదనకుగురి చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ గుగులోత్ కిషన్ నాయక్,సోమ గోవర్ధన్ అన్నారు.అదేవిధంగా పదవి విరమణ చెందిన ఉద్యోగులను గౌరవిస్తూ,ఎలాంటి కాలయాపన లేకుండా వారి నుండి ఏమీ ఆశించకుండా ఇబ్బందుల గురిచేయకుండా వెంటనే పెన్షన్ మంజూరు చేసి వారు చేసే సేవలకు గుర్తిస్తూ మనోవేదన గురి కాకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మురళీధర స్వామి,పళ్ళ వెంకన్న,రవీందర్,సుధాకర్ తదితర ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం - విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

నమ్మించి మోసం చేశారు

రెండు గదులు, ఇంటి స్థలంకొని 14 లక్షలు మోసపోయాం

విలేకర్ల సమావేశంలో బాధితుడు పావులూరి వెంకటేశ్వర్లు




**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరం మధురానగర్ 3వ లైన్లో ఎన్ఎస్పి కాలవకట్టపై మండే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి డాక్యుమెంట్లు, ఫ్లాట్ నెంబర్ లేకుండా ఇండ్లు నిర్మించి విక్రయించేందుకు నమ్మించి 14 లక్షలు మోసం చేశారని పావులూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2005 లో 150 గజాల స్థలాన్ని 2-233/7 ఇంటి నెంబర్ పేరుతో 1032 గజాలు కుటుంబ సభ్యుల పేరుతో ఆక్రమించి తప్పుడు దృపత్రాలు సృష్టించి, ఇండ్లు కట్టించి అమ్మకానికి పెట్టి మండే వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించాడు. అందులో భాగంగానే సర్వేనెంబర్ 412లో 168.81 గజాల స్థలంలో రెండు గదులు ఇల్లు నిర్మించి తన భార్య పేరుతో 2013లో 14 లక్షలకు అమ్మాడని వాపోయారు. ఎన్ఎస్పి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అందులో నేను కొనుగోలు చేసిన ఇల్లు కూడా కూల్చివేసారని తెలిపారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. మండే వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు చేసే మోసాలను ప్రజలు గమనించి ఎవ్వరూ కూడా అటువంటి ఇంటి స్థలాలు, ఇండ్లను కొనుగోలు చేసి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్.. ఎన్ఎస్పి భూముల్లో అక్రమ నిర్మాణాలు, విక్రయాలపై విచారణచేసి వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాలాది రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం

డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**అక్షర విజేత, దేవరకొండ :** నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండా,చందంపేట మండలంలోని గాగిళ్లపురం, చింతపల్లి మండలంలోని నెల్వల పల్లి అనాజీపూర్ గ్రామాల డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు చింతపల్లి మండలంలోని నెల్వల పల్లి గ్రామంలో 20 డబుల్ బెడ్ రూం. చింతపల్లి మండలంలోని అనాజీపూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం నేరేడుగొమ్ము మండల కేంద్రం ఇంద్రావత్ తండా కు 45 డబుల్ బెడ్ రూం చందంపేట మండలంలోని గాగిళ్ల పూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేసిందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి ప్రతి ఏట 3,500 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, పిడి రాజ్ కుమార్, డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల తహసీల్దార్ లు ,ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ జడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మాను చౌదరి









**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ :** ఉప్పల్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలేజీలో సమస్యలను ప్రిన్సిపాల్ తో అడిగి తెలుసుకున్నారు. కాలేజీ మొత్తంలో 450 మంది విద్యార్థులు ఉన్నారని కేవలం ఐదు గదులలోనే రెండు పూటలా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు చాలా అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ అదనపు గదుల నిర్మాణానికి ఇంజనీరింగ్ వింగ్ వాళ్లతో తనిఖీ చేయించి అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, అదనంగా బాత్రూములు కూడా కావాలని ప్రిన్సిపల్కోరారు.జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ పాఠశాలకు అదనపు గదులు డైనింగ్ హాల్ కావాలని కలెక్టర్ ను కోరారు. తనకు ప్రతిపాదనలు పంపాలని పరిశీలించి మంజూరుచేస్తామని కలెక్టర్ సూచించారు. అనంతరం, కాలేజ్ వాచ్మెన్ తనకు సరిగా జీతం రావడం లేదని చాలా ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ్ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**అక్షర విజేత వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం రోజున సిసి బానోత్ జ్యోతి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా సిసి బానోత్ జ్యోతి మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఓబీ, విఓఏలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికి ఇందిరమ్మ చీర-సారెలు అందజేత




**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** మండల కేంద్రంలో మంత్రివర్యులు సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనలమేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కురి ఐలయ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సోదరీమణులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ఏర్పాటుచేసి, ఆడపడుచు లందరికీ చీరలు పంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఎంతో మంది పేద బడుగు బలహీనవర్గాలకు తోడుగా నిలుస్తూ,ప్రతి ఒక్క ఆడబిడ్డకు సొంత ఇంటి ఆడబిడ్డలా చీర-సారెలు పంచి ప్రతి ఒక్కరి కండ్లల్లో ఆనందం నింపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా సోదరీమణులు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చేన్నోజు శీను ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి నాయకులు, సీనియర్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి నల్లకోటి చీకుర్తి రమేష్ మహిళా సోదరీమణులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో గురుకులం విద్యార్థి పి.శివాజీ 55 కిలోల విభాగంలో కాంస్య పతకంతో మెరిసి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచాడు



**అక్షర విజేత, కంగ్టి :** రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఎస్జిఫ్ 69వ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కంగ్టి మండలంలోని మా పాఠశాల విద్యార్థి పి. శివాజీ 55 కిలోల బరువు విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీ వేదికపై శివాజీ చూపిన సమర్థత, శ్రమ, ధైర్యం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ విజయంతో పాఠశాల పేరు రాష్ట్రస్థాయిలో వెలుగొందిందని ప్రిన్సిపాల్ డి. విజయ్ తెలిపారు. శివాజీ సాధించిన పతకంలో పిఇడి మహేష్, పిఈటీ విష్ణు అందించిన శిక్షణ, మార్గదర్శకం, శ్రద్ధ ప్రధాన పాత్ర వహించిందని ఆయన ప్రశంసించారు. క్రీడల పట్ల శివాజిలో ఉన్న పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థి విజయం పాఠశాల మొత్తంలో ఆనందాన్ని నింపగా, ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు సహవిద్యార్థులు శివాజిని ఘనంగా అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా శివాజీ మరిన్ని విజయాలు సాధిస్తాడనే నమ్మకం వ్యక్తమైంది. క్రీడా రంగంలో గ్రామీణ విద్యార్థులు ఇలాగే ముందుకు రావడానికి పాఠశాల తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రిన్సిపాల్ డి. విజయ్ తెలిపారు. శివాజి విజయంతో పాఠశాలలో క్రీడా ఉత్సాహం మరింత పెరిగింది.

## జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన ములుగు జిల్లా లక్ష్మీదేవి పేట క్రీడాకారుడు గోగు శేషు






**అక్షర విజేత, వెంకటాపూర్ (రామప్ప):-** ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు చెందిన కబడ్డీ క్రీడాకారుడు గోగు శేషు జాతీయ స్థాయి కి ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, జనార్దన్ తెలిపారు. ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనిపాట్ లో జరిగే 35వ జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో గోగు శేషు తెలంగాణ తరుపున పాల్గొంటారని పేర్కొన్నారు. గత సెప్టెంబర్ లో నిజామాబాదు జిల్లా ముప్కాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయి కి ఎంపిక అయినదుకు ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

## శివంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇరు వర్గాల మధ్య వర్గ పోరు.!

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పర్యటనలో రెండు వర్గాల మధ్య తోపులాట!!



**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండలంలోని శ్రీ బగలాముఖి అమ్మవారి శక్తిపీఠం యాగశాల ప్రారంభోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పర్యటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆయన రాకను పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ర్యాలీ అనూహ్యంగా వర్గపోరుకు వేదికైంది. మండల కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలు , రెండు గ్రూపులు ఒకరినొకరు ఎదిరించాయి. ర్యాలీలో ఇరు వర్గాల మధ్య తోపులాటలు చోటుచేసుకోవడంతో వాతావరణం క్షణాల్లో ఆందోళనకరంగా మారింది. కొందరు కార్యకర్తలు పరస్పరం దాడులకు కూడా పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. రెండు వర్గాల నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని శాంతింపజేశారు కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత రాజకీయాలు, గ్రూపు పోరు మళ్లీ బయటపడటంతో స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చలకు తావు మొదలైంది.

## నూతన బి ఆర్ ఎస్ కాప్రా అధ్యక్షుడిగా ఎన్నికైన బైరి నవీన్ గౌడ్ ని సన్మానించిన కమ్మ సంఘం సభ్యులు





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని కాప్రా డివిజన్ కు నూతనంగా ఎన్నికైన బైరి నవీన్ గౌడ్ సభను ఉద్దేశించి మాట్లాడిన కమ్మ సంఘ ప్రతినిధులు, నవీన్ గౌడ్ ప్రజా సేవా ధృక్పథం, ప్రాంత అభివృద్ధిపట్ల ఆయన చూపుతున్న కృషి, అందరిని సమానంగా గౌరవించే ఆయన నేతృత్వ లక్షణాలను ప్రశంసించారు. ఈ నూతన బాధ్యతల్లో కూడా ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడిన బైరి నవీన్ గౌడ్ , నా మీద ఉంచిన విశ్వాసానికి, చూపిన ప్రేమకు కాప్రా డివిజన్ ప్రజలకు మరియు కమ్మ సంఘానికి హృదయపూర్వక ధన్యవాదాలు. కాప్రా డివిజన్ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పని చేస్తాను అని తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ








**అక్షర విజేత యాదాద్రి :** యాదగిరిగుట్ట మండలం తాళ్ళగూడెం గ్రామ పరిధిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీపీల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం మాట్లాడుతూ గ్రామ నాయకులు పంపిణీ చేశారు మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో మహిళా సంఘాలకు మొదటి ప్రాధాన్యత ఉన్నామని అన్నారు ఈ చీరలను చూసి గ్రామాల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు కసావు క్రిష్ణ , గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వాతి,ఉపాధ్యక్షులు ఈదులకంటి , మాజీ సర్పంచ్ ఈదులకంటి భాస్కర్, సుదగాని అయిలయ్య , సుదగాని అజయ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రేవల్లి మండల పోలీస్ స్టేషన్ సందర్శించిన

వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గల వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు సందర్శించడం జరిగింది అనంతరం ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రజిత పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, మహిళా సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**అక్షరవిజేత,రాయికల్ :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో రాయికల్ మండలానికి చెందిన 142 మందిఆడబిడ్డలకు,రాయికల్ పట్టణానికి చెందిన 35 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసి,25 మందికి మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ,షాదీ ముభారక్ చెక్కులను,11 మందికి మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయికల్ మండలంలో మొత్తం 910 ఇందిరమ్మ ఇళు మంజూరు చేయటం జరిగిందని,నేడు 142 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రొసీడింగ్ పత్రాలను ఇవ్వడం ఆనందదాయకంగా ఉందని అన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం ఇస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని,మొదటగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలోనే జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక పల్లె దవాఖానలు మంజూరు కావడం జరిగిందని,రాష్ట్రంలో విద్య వైద్యానికి మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున,ఎంపీడీవో బింగి చిరంజీవి, ఫాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,గండ్ర రమాదేవి అచ్యుత రావు,కోల శ్రీనివాస్ , రవీందర్ రావు,రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్,ఎంపివో సుష్మా, పంచాయతీరాజ్ ఏఈ సివి.ప్రసాద్,రాయికల్ పట్టణ,మండల,గ్రామ, వార్డు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు 28 న చలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

జంగాలపల్లి (ఇంచర్ల )అబ్బాపూర్ తాటి వనాల్లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ చేసిన కల్లు గీత కార్మికులు

ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలి.

కల్లు గీత కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్

జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిది:-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 చలో సూర్యాపేట రణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్ లు గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. .సోమవారం రోజున ములుగు మండలం లోని జంగాలపల్లి (ఇంచర్ల) సోసైటీ మరియు అబ్బాపూర్ సోసైటీ లలో నిరేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో ఈనెల 28 న జరుగుచలో సూర్యాపేట రణభేరి పోస్టర్ లను సొసైటీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్. మోటపోతుల రఘుపతి గౌడ్ ల అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉయ్యాల మధుకర్ గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛను 4000 ఇవ్వాలనిఅలాగే గీత వృత్తి పింఛన్ సైట్ను తక్షణమే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తాటి.ఈత చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని అలాగే పెండింగ్లో ఉన్న ఎక్సిగ్రేసియాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీత సోసైటీ లను తక్షణమే పునరుద్దరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈనెల 28న సూర్యాపేట లో జరుగు రణభేరి బహిరంగ సభ కు మండలం నుండి అన్ని గ్రామాలనుండి గీత కార్మికులు కదిలి రావాలని కల్లుగీత కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ మరియు ఇంచెర్ల గౌడ సంఘం సొసైటీ సభ్యులు ఆరెల్లి సదానందం గౌడ్, మోట పోతుల సురేందర్ గౌడ్, తాళ్ళ పెల్లి సారయ్య గౌడ్. దూలం శ్రీనివాస్ గౌడ్ బీమగాని సాంబయ్య. బీమగాని బిక్షపతి గౌడ్. వేముల కృష్ణ గౌడ్. వేముల వెణు గౌడ్. రాగుల ప్రణయ్ గౌడ్, తో పాటు 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్

దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిందని,ఇట్టి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్. అన్నారు.దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు గంపల శివకుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం ర్యాలీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ . ముదిరాజ్.మాల మహానాడు. ఎమ్మార్పీఎస్ .నేతకాని. ఇతర ప్రజా సంఘాల నాయకులు ఎండి ఖలీల్ ఖాన్.చిటమట రఘు. చెన్నూరి బాలరాజు. వావిలాల నరసింహారావు.గంపల శివకుమార్. దుర్గ%శీ% లక్ష్మీకాంత్. కర్నె రమేష్. గద్దల నవీన్ లు మాట్లాడుతూ భారత దేశానికి నవంబర్ 26న రాజ్యాంగ రచన పూర్తి చేసుకొని ఆమోదించబడిందని అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. చిటమట రఘు. చెన్నూరి బాలరాజు.ఎండి ఖలీల్. వావిలాల నరసింహారావు. గంపల శివకుమార్ .కుక్కల రాములు. ఉమాగాని రమేష్.దుర్గం లక్ష్మీకాంత్ . కర్నె రమేష్ . గద్దల నవీన్. రంజిత్ . నావత్ కిరణ్.ఎజాజ్. వడిదల హనుమంతు. పాగా నాగరాజు. కందుకూరి రతన్ .సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ రెండా, మూడా మరోసారి బోడుప్పల్ కు దక్కనున్న మేయర్ పదవి

తోటకూర అజయ్ వైపే అందరి చూపు..

**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని గ్రేటర్ హైదరాబాదు లో అవుటర్ రింగ్ రోడ్ లోపలి కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేయాడంతో మరో కొత్త చర్చకు దారితీసింది.ఇప్పుడున్న గ్రేటర్ హైదరాబాదు 150 డివిజన్లతో పాలకవర్గం ఉంది అయితే విలీన కార్పొరేషన్లులతో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉండడంతో అ డివిజన్ల సంఖ్య 250 నుండి 300 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మదిలో మరో ఆలోచన లేకపోలేదు గ్రేటర్ ను రెండు లేదా మూడు కార్పొరేషన్లు గా విభజించే అలోచన కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అలా జరిగితే గ్రేటర్ ఈస్ట్, వెస్ట్, సెంట్రల్ ప్రాంతాలు గా వార్డ్ ల విభజన ఉండవచ్చు అనేది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ.గ్రేటర్ ను విడగొడితే ఏలా గ్రేటర్ ను రెండు లేదా మూడుగా చేస్తే మహా మేడ్చల్ ఏర్పాటు చేసే అవకాశం ఉందనేది పలువురు అభిప్రాయం.ఒకవేళ అలాగే అయితే మాత్రం మరోసారి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కు మరోసారి అవకాశం దక్కనుందని రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. అజయ్ యాదవ్ బోడుప్పల్ కార్పొరేషన్ కు కేవలం అరు నెలలు మాత్రమే పదవీ లో ఉన్న కూడా 100 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తోటకూర ఫ్యామిలీ చాలా దగ్గర ఉంది.అజయ్ తండ్రి ప్రస్తుతం మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు ఇవన్నీ చూస్తే అవకాశం వస్తే మాత్రం అజయ్ యాదవ్ మరోసారి మేయర్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది.



# రాత్రి పూట డిన్నర్ చేశాక వాకింగ్ చేస్తే ఎన్నో అద్భుతమైన ఫలితాలు



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే వ్యాయామం అంటే మరీ కష్టపడి జిమ్‌లలో కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు సాధారణ వాకింగ్ చేసినా చాలు. ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం వాకింగ్ చేయడం వల్ల రోజంతా మెటబాలిజం ఎక్కువగా ఉంటుంది. ఇది క్యాలరీలను కరిగిస్తూనే ఉంటుంది. కనుకనే ఉదయం వ్యాయామం చేయాలని వైద్యులు చెబుతుంటారు. అయితే కేవలం ఉదయం మాత్రమే కాదు.. రాత్రి పూట భోజనం అనంతరం కూడా వాకింగ్ చేయాలి. దీంతో మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయడం ఎన్నో మంచి ఫలితాలను ఇస్తుందని వారు అంటున్నారు.

### అధిక బరువు, షుగర్ లెవల్స్..

రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కనీసం 10 నిమిషాల పాటు తేలికపాటి నడక కొనసాగించాలి. రాత్రి పూట మన మెటబాలిజం తగ్గుతుంది. కానీ వాకింగ్ చేస్తే మెటబాలిజంను పెంచుకోవచ్చు. దీంతో రాత్రి మనం నిద్రించినా కూడా మన శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. ఫలితంగా మనం నిద్రలో ఉన్నా కూడా మన శరీరంలోని కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట డిన్నర్ తరువాత వాకింగ్ చేస్తే ఎన్నో మంచి ఫలితాలను పొందవచ్చు. ఇక రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి డిన్నర్ తరువాత వాకింగ్ చేసేవారి ఫాస్టింగ్ షుగర్ లెవల్స్ చాలా వరకు తగ్గాయని తేల్చారు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించుకునేందుకు గాను రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయాలి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం.

### కొలెస్ట్రాల్ లెవల్స్..

కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా ఉన్నవారు రోజూ కచ్చితమైన డైట్‌ను పాటిస్తూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అప్పుడే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అయితే రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు రోజూ రాత్రి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే రోజూ రాత్రి వాకింగ్ చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని, కడుపు ఉబ్బరంగా ఉంటుందని భావించే వారు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేస్తే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. రాత్రి పూట డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్





**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు విచ్చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామంలోని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎస్సీ సబ్ ప్లాన్ 15 లక్షల రూ:ల నిధులతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, పిఏసిఎస్ చైర్మన్ రాజలింగం, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, ముఖీద్, వేణు, సతీష్, శివ, జగదీష్, ప్రశాంత్, రాజేందర్, గణపతి, గంగారం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్



**అక్షరవిజేత,టేక్మాల్ :** మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా హెచ్. అరవింద్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఆయన రామయంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మండల ప్రజలకు కోరారు.అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటి పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండి ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

# సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందునే మహిళలకు చీరల పంపిణీ..

బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్..లి



**అక్షరవిజేత,టేక్మాల్ :** సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈసందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని చీరలు పంపిణీ చేస్తున్నారని,పట్టణ ప్రాంతాలలో ఎన్నికలు లేనందున ఈ ప్రాంతాల్లో మహిళలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు.ప్రస్తుతము ఏ పండుగలు లేవని కేవలం పంచాయతీ ఎన్నికల ఓట్ల కోసం ప్రజల ను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలలో అనేకం అమలు చేయకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళల మీద గౌరవం ఉంటే గతంలో హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 చెల్లించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అనేక నెలలుగా గ్యాస్ సబ్సిడీ కూడా రావడం లేదన్నారు. పెదిటీ ఆడపిల్ల కు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం ఇస్తామన్నమాట ఏమాయే. ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం నోరు ఎత్తడం లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మరని ప్రభుత్వం పై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు.

# మీరు యజమానా? వాచ్ మ్యానా?



దైనందిన జీవితంలో సత్యం అనిపించిన ఎన్నో విషయాలు ఆర్థిక సూత్రాల్లో అంతగా ఇమడవు! ఓ మధ్యతరగతి మనిషికి పొదుపు అంటే%ొ% ఖర్చులు తగ్గించుకోవడం వరకే ఆలోచిస్తాడు. మదుపు అంటే ప్రైవేటుగా చిట్స్ వేసి.. ధర్మవడ్డీకి తిప్పడమనే తెలుసు!! ముచ్చటపడి కట్టుకున్న ఇంట్లో మురిపెంగా ఉండాలని ఉన్నా.. ఇంకేదో ఆశిస్తాడు. రూపాయి, రూపాయి కూడబెట్టి ఇల్లు మీద ఇల్లు కట్టి.. యజమానిగా చెలామణీ కావాలని ఆశిస్తాడు. ఈ రకంగా ఆలోచించిన ఎందరో.. యజమానులుగా కన్నా, జీతం భత్యం లేని వాచ్‌మెన్లుగా మిగిలిపోతున్నారు. ఏ పెట్టుబడి అయినా మనల్ని ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదై ఉండాలి. కానీ, ఆ పెట్టుబడే గుదిబండగా మారితే.. ఆశించిన లాభాలు రావు సరికదా, తలకు మించిన భారంగా పరిణమిస్తుంది. నడివయసులోనే సొంతింటి కలను నిజం చేసుకున్న వారు నిజంగా అదృష్టవంతులే! దానికి తృప్తిచెంది.. ఇతర పెట్టుబడుల గురించి ఆలోచిస్తే మేలైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చు. కానీ, చాలామంది మూసపద్ధతికి అలవాటుపడినవాళ్లే ఉంటారు. వాళ్లు చేసే తప్పులు ఎలా ఉంటాయో పరశురామ్ కథ చదివితే అర్థమవుతుంది. పరశురామ్ ప్రైవేట్ ఉద్యోగి. మంచి జీతం వస్తుంది. ఊళ్లో కొద్దోగొప్పో ఆస్తి ఉంది. భార్య, ఇద్దరు పిల్లలు. జీవితం ఉన్నంతలో రిచ్‌గానే సాగిపోతుంది. పిల్లలు బడి వయసు దాటి కాలేజీలోకి ప్రవేశించారు. ఒకరోజు పరశురామ్ అత్తామామ ఊడిపడ్డారు. అత్తగారేమో తన కూతురుతో వంటింట్లో సొంతిళ్లు సొద మొదలుపెట్టింది. మామగారేమో అల్లుడితో అదే విషయాన్ని తన అనుభవాన్నంతా రంగరించి చెప్పనారంభించాడు. ‘అల్లుడుగారూ! కూడబెట్టిన సొమ్ముతో మంచి స్థలం తీసుకోండి. మంచి బిల్డర్‌కు ఇచ్చి లోను మీద ఇల్లు కట్టుకోవచ్చు. మూడంతస్తులు వేసి.. పై పోర్షన్‌లో మీరు ఉండి, మిగతావి అద్దెకిస్తే.. తిని కూర్చోవచ్చు! ఏమంటారు?’ అన్నాడు. మామగారి ఆలోచన సబబుగానే తోచింది పరశురామ్‌కు. తల్లి బోధతో అతని భార్య కూడా ఆలోచించండి అన్నట్టుగా చూసింది.

### కోరికలు.. ఫిర్యాదులు..

ఇల్లు కట్టాలని ఫిక్సయిన పరశురామ్ అప్పటి వరకు తను కూడబెట్టుకున్న డబ్బంతా వెలికితీశాడు. ఈపీఎఫ్‌లో ఉన్న మొత్తాన్ని తీసుకున్నాడు. కొంత బంగారం కుదువపెట్టాడు. వెంచర్‌లో చిన్న స్థలాన్ని అమ్మేసి రూ.కోటి సర్దుబాటు చేసుకున్నాడు. ఆ మొత్తంతో నగర శివారులో 220 గజాల స్థలం కొన్నాడు. బిల్డర్‌ను సంప్రదిస్తే మరో కోటితో జీం2తోపాటు పైన పెంట్‌హౌజ్ నిర్మించేలా ఒప్పందం చేసుకున్నాడు. బ్యాంకులో రూ.1.20 కోట్లు గృహరుణం తీసుకున్నాడు. అప్పటికే 45 ఏండ్లు ఉండటంతో, లోను టెన్యూర్ 15 ఏండ్లు పెట్టుకున్నాడు. ఈఎమ్ఐ రూ.1.20 లక్షలుగా ఫిక్సయింది. అంటే అతని జీతంలో సగం వాయిదాకు చెల్లించాలని ఫిక్సయ్యాడు! ఇల్లు పూర్తయింది. ఆరు పోర్షన్లు అద్దెకిస్తే నెల తిరిగేసరికి రూ.60వేలు వసూలు అవుతున్నాయి. పరశురామ్ ఆనందానికి అవధుల్లేవ్. మూడు నెలలు గడిచాయో లేదో.. అద్దెదారులు పరస్పరం గొడవలకు దిగడం, తీర్పు కోసం పరశురామ్ తలుపు తట్టడం కామన్ అయిపోయింది. తప్పు చేసిన వారిని ఇల్లు ఖాళీ చేయించడమో, అలా చేయలేకపోతే తమదే ఒప్పు అనుకున్న వాళ్లు మరో ఇంటికి మకాం మార్చడమో జరుగుతూ వచ్చింది. ఆరు పోర్షన్లలో ఎప్పుడూ రెండు ఖాళీగానే ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు..

## తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? ఈ విషయాలు తెలుసుకోండి.!

తిన్న తర్వాత మీకు కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? అలా అయితే, మీరు సమస్యతో బాధపడుతుండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం అనిపిస్తుందా? ఈ విషయాలు తెలుసుకోండి.!

మనలో చాలా మంది తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. జీర్ణవ్యవస్థలో అధిక గ్యాస్, త్వరగా తినడం, మలబద్ధకం, కొన్ని రకాల ఆహారాలు, అతిగా కొవ్వు లేదా కారంగా ఉండే ఆహారాలు తీసుకోవడం కూడా దీనికి కారణం కావచ్చు. మీరు కూడా తిన్న తర్వాత కడుపు నొప్పి, ఉబ్బరం సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? అలా అయితే, మీరు %×దీూ% సమస్యతో బాధపడుతుండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అసలు %×దీూ% అంటే ఏంటి? ఈ సమస్యతో బాధపడేవారు ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఛానల్ ఫాలో అవ్వండి ఏమిటి?అంటే ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ ఇది కడుపు, ప్రేగులను ప్రభావితం చేసే ఒక సాధారణ, దీర్ఘకాలిక జీర్ణ సమస్య. దీని ప్రధాన లక్షణాలు కడుపు నొప్పి, తిమ్మిరి, ఉబ్బరం, గ్యాస్, అతిసారం లేదా మలబద్ధకం (లేదా రెండూ). %×దీూ% ప్రాణాంతకం కానప్పటికీ, ఇది జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్యకు మందులు, చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సమస్య ఉన్నవారు కరిగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఓట్స్, పప్పులు, క్యారెట్లు, బంగాళదుంపలు వంటివి తినాలి. అలాగే, తక్కువ ఫ్రక్టోజ్ ఉన్న పండ్లు (అరటిపండ్లు, బెర్రీలు) అల్లం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. %×దీూ% లక్షణాల ప్రకారం, మలబద్ధకం తగ్గించడానికి ఫైబర్ ముఖ్యమైనది, కానీ కొందరికి కరగని ఫైబర్ (బీన్స్, బ్రోకలీ వంటివి) ఉబ్బరాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.సమస్యలు ఉన్నవారు కొన్ని ఆహారాలను తగ్గించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక ఫ్రక్టోజ్, గ్యాస్ కలిగించే కూరగాయలు (బీన్స్, బ్రోకలీ వంటివి), కొన్ని పాల ఉత్పత్తులు, కొవ్వు పదార్థాలను తీసుకోకండి. కెఫిన్, ఆల్కహాల్, కృత్రిమ తీపి పదార్థాలను కూడా నివారించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## హార్మోన్ ఇంబ్యాలెన్స్.. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త.!



మన శరీరంలోని దాదాపు ప్రతి ప్రక్రియను హార్మోన్లు నియంత్రిస్తాయి. అందువల్ల, హార్మోన్ల సమతుల్యతలో అంతరాయం అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, ప్రారంభ సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం.

ఇంటర్నెట్ డెస్క్: హార్మోన్లు అనేవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే రసాయన దూతలు, ఇవి రక్తప్రవాహం ద్వారా శరీరమంతా సందేశాలను ప్రసారం చేస్తాయి. అవి మన మానసిక స్థితి, శక్తి, జీవక్రియ, నిద్ర, ఆకలి, రుతుచక్రం, పునరుత్పత్తి ఆరోగ్యం, పెరుగుదలను నియంత్రిస్తాయి. ఏదైనా కారణం చేత శరీరంలో హార్మోన్ల స్థాయిలు అధికంగా లేదా తగినంతగా లేనప్పుడు దానిని హార్మోన్ల అసమతుల్యత అంటారు. దీని ప్రభావాలు క్రమంగా కనిపిస్తాయి.చాలా మంది వాటిని విస్మరిస్తారు. అయితే, వాటిని పరిష్కరించకపోతే బరువు పెరగడం, క్రమరహిత రుతుక్రమం, చర్మ సమస్యలు, మానసిక మార్పులకు కూడా దారితీయవచ్చు. ఛానల్ ఫాలో అవ్వండిహార్మోన్ల అసమతుల్యత అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. అత్యంత సాధారణ కారణం జీవనశైలి లోపాలు. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, నిద్ర లేకపోవడం, నిరంతర ఒత్తిడి అన్నీ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. మహిళల్లో గర్భం, %రాజుూ%, థైరాయిడ్ సమస్యలు కూడా దీనికి కారణమవుతాయి. ఇంకా, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, తక్కువ శారీరక శ్రమ, ఊబకాయం, వాపు కూడా శరీర హార్మోన్ల వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారకాలు, అధిక మందుల వాడకం, అధిక కెఫిన్ లేదా ఆల్కహాల్ వినియోగం కూడా కారణమవుతాయి. ప్లాస్టిక్‌లలో %దీూూ% వంటి పర్యావరణ రసాయనాలు కూడా ఎండోక్రైన్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. శరీరం సమతుల్యతను తిరిగి పొందగలిగేలా ఈ అంశాలను వెంటనే పరిష్కరించడం చాలా ముఖ్యం.

### హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు

మీరు తగినంత నిద్రపోతున్నప్పటికీ, అత్యంత సాధారణ లక్షణం నిరంతర అలసట. ఆకస్మిక బరువు పెరగడం లేదా తగ్గడం కూడా ఒక సంకేతం. మహిళల్లో మొటిమలు పెరగడం, జుట్టు రాలడం హార్మోన్ల అసమతుల్యతకు సాధారణ సంకేతాలు. మానసిక స్థితిలో మార్పులు, చిరాకు, ఆందోళన, నిరాశ భావాలు కూడా హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కావచ్చు. నిద్రలేమి లేదా అధిక నిద్ర, జీర్ణ సమస్యలు, ముఖం వాపు, తరచుగా తలనొప్పి వంటి సంకేతాలు ఉంటాయి. ఈ లక్షణాలు చాలా కాలం పాటు కొనసాగితే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. అలాగే, చక్కెర తీసుకోవడం తగ్గించండి. పుష్కలంగా నీరు తాగండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి.

## శీతాకాలం.. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే.!



శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యాన్ని ఎలా జాగ్రత్తగా చూఇంటర్నెట్ డెస్క్: శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలి శరీర రోగనిరోధకశక్తిని బలహీనపరుస్తుంది, ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇంకా, ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల అధిక లేదా తక్కువ రక్తపోటు వస్తుంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరికీ ప్రమాదకరం. చల్లని గాలులు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. దీని వలన అలసట, తలతిరుగుడు, బలహీనత ఏర్పడుతుంది. విటమిన్ డి లోపం, చర్మం పొడిబారడం కూడా గర్భిణీ స్త్రీలకు సమస్యగా ఉంటుంది. అందువల్ల, ఈ సీజన్‌లో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.శీతాకాలం గర్భిణీ స్త్రీలను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది . గర్భధారణ సమయంలో రోగనిరోధక శక్తి ఇప్పటికే బలహీనంగా ఉన్నందున, ఫ్లూ, జలుబు, న్యుమోనియా వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు అతిపెద్ద ప్రమాదం. చల్లని ఉష్ణోగ్రతలు రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయి. దీని వలన చేతులు, కాళ్ళు చల్లబడటం, తిమ్మిరి, రక్తపోటులో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కొంతమంది మహిళలు కీళ్ల నొప్పులు, అలసట, శ్వాస సమస్యలను కూడా అనుభవించవచ్చు. చర్మం పొడిబారడం, పగుళ్లు సర్వసాధారణం. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి స్థాయిలు తగ్గుతాయి. దీని వలన ఎముకలు బలహీనపడతాయి. శరీరం తగినంత వెచ్చగా లేకపోతే కండరాల దృఢత్వం, నొప్పి కూడా సమస్యగా ఉంటుంది. అందువల్ల, గర్భధారణ సమయంలో చల్లని వాతావరణం ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి.గర్భిణీ స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?గర్భిణీ స్త్రీలు శీతాకాలంలో క్రమం తప్పకుండా వెచ్చని దుస్తులు ధరించాలి.విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. చాలా చల్లగా ఉండే ఆహార పదార్థాలను తినడం మానుకోండి.పగటిపూట తేలికపాటి వ్యాయామం లేదా వాకింగ్ చేయాలి. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది.ఈ సీజన్‌లో దాహం వేయకపోయినా తగినంత నీరు తాగుతుండాలి.ఉదయం సూర్యరశ్మికి నిలబడటం చాలా ముఖ్యం.వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బయటకు వెళ్ళేటప్పుడు మాస్క్ ధరించండి.గర్భధారణ సమయంలో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం కాబట్టి, తగినంత నిద్రపోండి. ఒత్తిడిని నివారించండి. ఏవైనా అసాధారణ లక్షణాలు ఉంటే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.వైద్యుల సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోండి.ఎప్పటికప్పుడు ప్రినేటల్ చెకప్‌లు చేయించుకోండి.ద

## అదేమంత పెద్ద ప్రాబ్లం కాదు.. మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న ధోరణి ఇదే!



మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా మనిషి జీవన శైలి కూడా మారుతోంది. మోడ్రన్ టెక్నాలజీ కూడా అందుకు ఎంతో దోహదపడుతోంది. కానీ ఇటీవల వీటితోపాటు మానసిక, ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా స్ట్రెస్, డిప్రెషన్, మూడ్ స్వింగ్ అనే పదాల వాడకం ప్రస్తుతం కామన్ అయిపోయిందని, వీటిని చాలామంది పెద్ద సమస్యలుగా గుర్తించకపోవడంవల్ల బాధితులు అవస్థలు పడాల్సి వస్తోందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.కెరీర్ ఫస్ట్.. పెళ్లి అంత అర్జంట్ ఏం కాదు!ఎవరైనా ఒక వ్యక్తి తన ఆరోగ్యం బాగోలేదని అంటే డాక్టర్ వద్దకు వెళ్లాలని సలహా ఇస్తుంటాం. కానీ అదే వ్యక్తి మనసు బాగోలేదని అంటే మాత్రం అవునా.. అనేసి ఊరుకుంటాం. ఎందుకంటే మెంటల్ హెల్త్ గురించి మనమే కాదు, సమాజంలో ఎవరూ పెద్దగా పట్టించుకోరు. దానిపై డిస్కషన్ పెట్టరు. పైగా అదొక వ్యక్తిగత సమస్యగానో, బలహీనతగానో భావిస్తుంటారు. ఇటువంటి పరిస్థితులవల్లే సాధారణ మానసిక ఒత్తిడి తీవ్రమైన డిప్రెషన్‌కు దారితీస్తోందని ఇండియన్ జర్నల్ ఆఫ్ సైకియాట్రిలో పబ్లిషైన ఒక అధ్యయనం పేర్కొంటున్నది. - గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభం47% మందిలో అదే ఆలోచన..మెంటల్ హెల్త్‌పై ప్రజల్లో ఎటువంటి ఆలోచన, అవగాహన ఉందో తెలుసుకునేందుకు నిపుణులు పలు కోణాల్లో అధ్యయనాలు నిర్వహించారు. అయితే 47 శాతం మంది ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు హింసాత్మకంగా ఉంటారని నమ్ముతున్నట్లు తేలింది. మరో 60 శాతం మంది దానిని పర్సనల్ ప్రాబ్లమ్‌గా, బాధితుల వ్యక్తిగత వ్యవహారంగా చూస్తున్నారు. పైగా కొందరు నచ్చిన పనులు, వ్యాయామం చేయడం వంటివి ఒత్తిడిని తగ్గిస్తాయని సలహా ఇస్తుంటారు. పీరియడ్ బ్లడ్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రెండ్‌కారణాలు ఇవే..భారత దేశంలోనూ మానసిక ఆరోగ్య సమస్యలు ఇటీవల పెరుగుతున్నాయి. 13 నుంచి 17 ఏండ్లలోపు వయస్సు గల వారిలో 7.3 శాతం వీటిని ఎదుర్కొంటున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. చిన్నగా ప్రారంభమైనప్పుడు గుర్తించకపోవడం, బయటపడే ప్రయత్నం చేయకపోవడం వల్ల స్ట్రెస్ అనేది క్రమంగా డిప్రెషన్‌కు దారితీస్తోంది. అనుకున్నవి జరగనప్పుడు, కుటుంబ, వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు వెంటాడటం వంటివి ఎక్కువగా ఒత్తిడికి గురిచేస్తుంటాయి. అయితే ఇవి తాత్కాలికంగా వచ్చిపోతుంటాయి. కానీ ఎక్కువకాలం కొనసాగితే మాత్రం డిప్రెషన్‌కు దారితీస్తాయని నిపుణులు చెప్తున్నారు.%నీటితో చార్జ్ అయ్యే బ్యాటరీ.. అల్బర్టా శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ!లక్షణాలు - పరిష్కారండిప్రెషన్ లక్షణాల విషయానికి వస్తే నిద్రలేమి, ఎప్పుడూ ఏదో కోల్పోయినట్లు బాధగా ఉండటం, వర్క్ మీద ఇంట్రెస్ట్ లేకపోవడం, తరచుగా అపరాధ భావంతో ఉండటం, సూసైడ్ చేసుకోవాలనిపించడం, విషయాలపట్ల క్లారిటీ లేకపోవడం వంటివి ఉన్నాయి. ఈ వెల్‌లో ప్రాబ్లం ఉన్నప్పుడు తప్పక సైకియాట్రిస్టులను సంప్రదించాలి. కొందరు ఒత్తిడి లేదా డిప్రెషన్ వంటివి ఉన్నప్పుడు మద్యపానం చేయడం, విహారయాత్రలకు వెళ్లిరావడం, యోగా, ధ్యానం వంటివి చేస్తే తగ్గిపోతాయని సలహా ఇస్తుంటారు. కానీ ఇవి మాత్రమే డిప్రెషన్‌కు సరైన పరిష్కారం కాదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే సాధారణ ఒత్తిడిలో ఉన్నప్పుడు అవి రిలాక్సేషన్ ఇవ్వొచ్చునేమో కానీ క్రానిక్ స్ట్రెస్ లేదా డిప్రెషన్ వంటి వాటికి మాత్రం వైద్యపరమైన చికిత్సలు అవసరమని చెబున్నారు.లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. 'దిశ' ధృవీకరించలేదు. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

## నీటితో చార్జ్ అయ్యే బ్యాటరీ.. అల్బర్టా శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ!



బ్యాటరీలు ఏవైనా చాలా వరకు విద్యుత్ ఆధారితంగానే పనిచేస్తుంటాయి. అందుకోసం వివిధ రసాయనాలు, పదార్థాలు, సూర్యకాంతి వంటి శక్తి వనరులను ఉపయోగించుకుంటాయి. కానీ అల్బర్టా అండ్ రాయల్ మెల్బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ పరిశోధకులు ఇందుకు భిన్నంగా నీటి చార్జ్ అయ్యే విధంగా, ఆధారితంగా పనిచేసే సరికొత్త బ్యాటరీని డెవలప్ చేశారు. ఇంతకీ అది ఎలా తయారు చేశారు? ఏ విధంగా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.కరీర్ ఫస్ట్.. పెళ్లి అంత అర్జంట్ ఏం కాదు!నీటితో చార్జ్ అయ్యే సరికొత్త బ్యాటరీని డెవలప్ చేయడం టెక్నాలజీ రంగంలో మరో ముందడుగు అంటున్నారు పరిశోధకులు. ఎందుకంటే ఇది అగ్ని ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్స్ వంటి ప్రమాదాలను నివారిస్తుంది. అటువంటి సందర్భాల్లో అందులోని ఫ్లమ్మబుల్ సాల్వెంట్లకు బదులుగా ఆక్వియస్ ఎలక్ట్రోలైట్లను ఉపయోగించుకొని సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను అందిస్తుంది. అల్బర్టా యూనివర్సిటీలోని కెమికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలోని మెటీరియల్స్ సైంటిస్ట్ జియోలీ వాంగ్ అనే నిపుణులు తన విద్యార్థులతో కలిసి దీనిని అభివృద్ధి చేశాడు.గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభంనిపుణులు కొత్తగా డెవలప్ చేసిన బ్యాటరీ పనితీరు విషయానికి వస్తే దీని లోపల ఎలక్ట్రోలైట్‌గా నీరు ం కొంచెం సాల్ట్ మిశ్రమం ఉంటుంది. తయారీ సందర్భంగానే ఫ్యాక్టరీలోనే సీల్ చేసి పెడతారు. కాబట్టి వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్నప్పుడు సహజంగానే ఈ నీటి ఆధారితంగా పనిచేస్తుంది. జస్ట్ సాధారణ లిథియం బ్యాటరీలా చార్జ్ చేసుకుంటే సరిపోతుంది. కానీ లోపల ద్రవం నీటి ఆధారితమై ఉంటుంది కాబట్టి త్వరగా పాడవదు. హీట్ కూడా అవదు. అగ్ని ప్రమాదాలు బ్యాటరీ పేలడం, మంటలు రావడం వంటివి దాదాపు జరిగే అవకాశం ఉండదు. ఎందుకంటే అల్బార్టా టీమ్ ప్రెజరైజ్డ్ ఆర్గానిక్ ఎలక్ట్రోడ్లను అభివృద్ధి చేసి, ఎనర్జీ, డెన్సిటీ, కెమికల్ రియాక్టివిటీ, ఎలక్ట్రానిక్ కండక్టివిటీ, థర్మల్ స్థిరత్వాన్ని పెంచడం ద్వారా దీనిని డెవలప్ చేసింది. ప్రస్తుతం తొలిదశ ప్రయోగాల్లో ఉన్న ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే భవిష్యత్తులో బ్యాటరీల వినియోగంలో ప్రమాదాలు చోటు చేసుకోవడం, షార్ట్ సర్క్యూట్స్, బ్యాటరీలు వంటివి కాలిపోవడం, పేలిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం దాదాపు ఉండదని నిపుణులు అంటున్నారుద

## ప్రమాదంలో పసి ప్రాణాలు.. తల్లిపాలలో యురేనియం!




అప్పుడే పుట్టిన పసి పిల్లల నుంచి రెండేళ్లలోపు పిల్లల వరకు తల్లిపాలను మించిన పోషకాహారం మరొకటి లేదని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎన్ని ఎక్కువ రోజులు తల్లిపాలు తాగితే అంత ఇమ్యూనిటీ సిస్టమ్ అభివృద్ధి చెందుతుందని సూచిస్తుంటారు. అయితే విపరీతంగా పెరుగుతున్న కాలుష్యం, మారుతున్న వాతావరణ పరిస్థితులు ఆ తల్లిపాలే పసిబిడ్డల ప్రాణాలకు గండం కాబోతున్నాయి. తల్లిపాలు పసివాళ్ళను పెను ప్రమాదంలోకి నెట్టేసే పరిస్థితి రాబోతుందని తెలుస్తోంది. చంద్రబాబు కంటే ట్రంప్ గొప్పవాడేం కాదు.. బండి రమేశ్ కామెంట్స్ వైరల్ఇంతకీ ఏమైందంటే.. తల్లిపాలలో యురేనియం ఆనవాళ్లు గుర్తించారు శాస్త్రవేత్తలు. బీహార్ లో ఎక్కువ గనులు ఉన్న ప్రాంతాల్లో తల్లుల పాలల్లో యురేనియం ఆనవాళు 5%జుూజుూఎ% పర్ మిలియన్ ఉన్నట్టు బాంబు పేల్చారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే ఇది తక్కువే అయినప్పటికీ.. భవిష్యత్తులో దీని మోతాదు పెరగవచ్చని భారత %చీవీణూ% నిపుణులు హెచ్చరించారు. అయితే అక్కడి తాగునీటి స్థాయిలో మాత్రం కనీస ప్రయాణాల కంటే 6 శాతం ఎక్కువగా యురేనియం ఆనవాళ్లు లభించడంపై ఆందోళన వ్యక్తం చేశారు

## గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభం




తెలంగాణ వైద్య రంగంలో మరో కీలక అడుగు వేస్తూ, గాంధీ ఆస్పత్రిలో ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆరోగ్య రంగంలో కొత్త దశను ప్రారంభించినట్లుగా వైద్యులు అభిప్రాయపడుతున్నారు.%ూశ్రీంశీ =ఖుం% - టైమ్ చెబితే కోరుట్లకు వస్తా.. కేటీఆర్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్సాధారణంగా రూ.10 లక్షల వరకు ఖర్చయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను గాంధీ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న చిన్నారులను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుర్తించి, ఈ సేవలు అందిస్తున్నారు. ఇయర్-నోస్-థ్రోట్ (%జుచీ%) విభాగం ఆధ్వర్యంలో ఐదేళ్ల లోపు పిల్లలకు ఈ శస్త్రచికిత్సలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ప్రారంభమైన తొలి రోజునే గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం వైద్యులు ఒక బాలుడికి విజయవంతంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్కాక్లియర్ ఇంప్లాంట్ సాయంతో పిల్లలు వినికిడి సామర్థ్యంతో పాటు మాట్లాడే నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు సామాన్య ప్రజలకు పలుకుబడి కలిగేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మేరకు ఈ వివరాలను సోమవారం ఎక్స్ వేదికగా వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనార్సింహ వెల్లడించారుద

## చలికాలంలో కాల్షియం లోపం.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే!




మానవ శరీరానికి అవసరమైన అతి ముఖ్యమైన ఖనిజాల్లో కాల్షియం ఒకటి. ఎముకలు, దంతాలు, కండరాల బలానికి, వాటి సమర్థవంతమైన పని తీరుకు ఇది చాలా ముఖ్యం. ఒకప్పుడు మిడిల్ ఏజ్ గల వారిలోనే ఈ లోపం ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా యువతరాన్ని కూడా వేధిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 22 శాతం మంది యువతీ యువకులు కాల్షియం లోపంతో తమ తమ పనుల్లో, కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే వృద్ధుల్లో కూడా మిగతా సీజన్లకంటే చలికాలంలో కాల్షియం లోపం ససమ్యలను ఎక్కువగా ఎదుర్కొంటారు. అయితే వాటిని ఎలా అధిగమించాలో తెలుసుకుందాం.ఎముకల్లో నొప్పి, మెడ నొప్పి, నడుము నొప్పి, ఎముకలు, కండరాల్లో పగుళ్లు వంటివి కూడా కాల్షియం లోపానికి సంకేతాలుగా ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా బోన్స్ పెళుసుగా మారడం, చిన్న దెబ్బ తగిలినా తీవ్రంగా గాయపడటం, గాయం త్వరగా మానకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాల్షియం అధికంగా లభించే ఆహారాలు, ముఖ్యంగా నువ్వులు, అవిసి కూర, కరివేపాకు, రాగులు, ఉలవలు, సాల్మన్ చేపలు, టోఫు, వైట్ బీన్స్, బ్రోకలి, అత్తి పండ్లు, పాలు, ఆకు కూరలు ఆహారంలో భాగంగా తీసుకోడం వల్ల క్రమంగా ఈ సమస్యను అధిగమించవచ్చు. దీంతోపాటు ఎముకల సాంద్రతను బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యాయామాలు చేయాలంటున్నారు ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు. గాంధీ ఆసుపత్రిలో వైద్య విప్లవం.. ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు ప్రారంభంకాళ్లు, చేతుల్లో జర్కఒకే దగ్గర కూర్చొని పనిచేస్తున్న ఉద్యోగుల్లో, వృద్ధుల్లో, చదువుకుంటున్న యువతలో కూడా అకస్మాత్తుగా కాళ్లు, చేతులు కొద్ది క్షణాలు వణకడం లేదా జలదరింపులు, తిమ్మిరి సంభవించడం వంటి ప్రాబ్లమ్స్ ఇటీవల కామన్ అయిపోతున్నాయి. ఇది కాల్షియం లోపానికి సంకేతమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలకూర, బచ్చలి కూర, తోటకూర, మొక్కల ఆధారిత ఆహారాలు, పాలు, సాల్మన్ చేపలు, బచ్చలికూర, మెగ్నీషియం, విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడంవల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. ఆరోగ్య నిపుణుల సూచనలను బట్టి లోపాన్ని అధిగమించడానికి అవసరమైతే కాల్షియం సప్లిమెంట్లు కూడా యూజ్ చేయవచ్చు. పీరియడ్ బ్లడ్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రెండ్‌లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. వైద్య నిపుణుల ప్రత్యక్ష సలహాలకు ప్రత్యామ్నాయం కాదు. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

# ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?





భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %పీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

**ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:**

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %పీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

**దీనిని ఎలా నియంత్రిస్తారు?**

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

**భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?**

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? మున్ముందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంటే ఇది భారత్ వద్ద కూడా ఉండనుంది.

# తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

**మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి**

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

**లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?**

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %ాూజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

**మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి**

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

**చెల్లింపును ఉపయోగించండి**

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



**టికెట్స్ పొందే అవకాశం:**

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# ఏసీ కంప్రెసర్ ఎందుకు పేలుతుంది..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. లేకుంటే బ్లాస్టింగే!

ఈ రోజుల్లో వేడి ఎక్కువయ్యే కొద్దీ ఏసీ వాడకం అంతగా పెరుగుతోంది. దీనితో ఎయిర్ కండిషనర్లకు సంబంధించిన సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏసీ కంప్రెసర్ పేలుడు కారణంగా కూడా చాలా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

**ఏసీ విషయంలో జాగ్రత్తలు అవసరం:**

ఎయిర్ కండిషనర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కొంచెం అజాగ్రత్తగా ఉన్నా %ాూజ% బ్లాస్ట్ అయ్యే ప్రమాదం ఉంది. నిజానికి, ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువును సరిగ్గా నిర్వహించకపోతే అది పనిచేయకపోవడం సర్వసాధారణం. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెద్ద సమస్యగా మారవచ్చు. ప్రాణాలు పోయే సంఘటనలు కూడా జరగవచ్చుంటున్నారు.

**కంప్రెసర్ ఎందుకు పేలుతుంది?**

ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడం అనేది ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి కారణమయ్యే తీవ్రమైన సంఘటన. ఇది సాధారణంగా కొన్ని తప్పులు, అజాగ్రత్త కారణంగా జరుగుతుంది. దీనిని నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ చాలా ముఖ్యమని ఏసీ టెక్నీషియన్స్ చెబుతున్నారు. కంప్రెసర్ పగిలిపోవడానికి ఇవి కొన్ని కారణాలు కావచ్చు.

**వేడెక్కడం:** కంప్రెసర్ బ్లాస్ట్ కావడానికి అధిక ఉష్ణోగ్రత ఒక ప్రధాన కారణం కావచ్చు. కంప్రెసర్ నిరంతరం అధిక ఉష్ణోగ్రత వద్ద నడుస్తుంటే, అగ్ని ప్రమాదం లేదా పేలుడు సంభవించే అవకాశాలు పెరుగుతాయి.

**నిర్వహణలో నిర్లక్ష్యం:** ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయకపోవడం మరియు నిర్వహించడం వల్ల కంప్రెసర్‌లో దుమ్ము, ధూళి మరియు ఇతర శిధిలాలు పేరుకుపోతాయి, ఇది కంప్రెసర్‌పై ఒత్తిడిని పెంచుతుంది మరియు అది విఫలమయ్యేలా చేస్తుంది.

**గ్యాస్ లీకేజ్:** కంప్రెసర్‌లో రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజ్ కావడం వల్ల కూడా పేలుడు సంభవించవచ్చు. లీకేజీ ఉంటే గ్యాస్ పీడనం అసాధారణంగా మారవచ్చు. ఇది కంప్రెసర్‌కు నష్టం కలిగించవచ్చు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు:** తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ పనితీరును ప్రభావితం చేస్తాయి. దానిని దెబ్బతీస్తాయి. ఇది చివరికి పేలుడుకు దారితీయవచ్చు.

**కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం:** కంప్రెసర్ కోసం కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం వల్ల కూడా ఓవర్ హీటింగ్, బ్లాస్ట్ సంభవించవచ్చు.

**కంప్రెసర్ బ్లాస్ట్‌ను నివారించడానికి మార్గాలు:**

**క్రమం తప్పకుండా సర్వీస్, నిర్వహణ:** మీ క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. ఇది కంప్రెసర్ శుభ్రపరచడం మంచిది. ప్రతి 6 నెలలకు లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఒక ప్రొఫెషనల్ చేత సర్వీస్ చేయించుకోండి.

**సరైన వోల్టేజ్ ఉండేలా చూసుకోండి:** వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ దెబ్బతినకుండా నిరోధించడానికి వోల్టేజ్ స్టెబిలైజర్‌ను ఉపయోగించండి.

**వోల్టేజ్ చెకింగ్:** వోల్టేజ్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోండి.

**గ్యాస్ లీకేజీని తనిఖీ చేయండి:** రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజీని



ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి. ఏదైనా లీకేజీ సంభవిస్తే, వెంటనే దాన్ని మరమ్మతు చేయండి. సర్టిఫైడ్ టెక్నీషియన్ నుండి మాత్రమే గ్యాస్ రీఫిల్లింగ్ చేయించుకోండి.

**ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ శుభ్రం చేయడం:** ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. ఇది కంప్రెసర్‌పై అదనపు ఒత్తిడిని కలిగించదు. ఇది సరిగ్గా పనిచేస్తుంది

**సరైన వెంటిలేషన్:** కంప్రెసర్, కండెన్సర్ యూనిట్ వేడెక్కకుండా నిరోధించడానికి చుట్టూ సరైన వెంటిలేషన్ ఉందని నిర్ధారించుకోండి. కంప్రెసర్‌ను ప్రత్యక్ష సూర్యకాంతిలో లేదా చాలా వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచవద్దు.

**కూలింగ్ ఫ్యాన్‌ను తనిఖీ చేయడం:** కూలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది సరిగ్గా పనిచేస్తుందో లేదో నిర్ధారించుకోండి. కూలింగ్ ఫ్యాన్‌లో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే దాన్ని రిపేర్ చేయండి.

# మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

**సేవలకు సబ్‌స్క్రిప్షన్**

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %ూమీ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

**విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:**

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

# మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**1930 సంఖ్య ఏమిటి?**

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.

**1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?**

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %ూూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

**ఏ సమాచారం ఇవ్వాలి?**

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

# ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..







రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

**నోటి ఆరోగ్యానికి వరం**

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

**జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం**

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

**శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి**

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

**బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం**

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**మానసిక ప్రశాంతతకు సహాయం**



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

**జాగ్రత్తలుజి**

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

**కావలసిన పదార్థాలు:**

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

**తయారీ విధానం:**

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

**వడియాలకు ప్రిపరేషన్:**

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

**రుచి కోసం మరికొన్ని చిట్కాలు:**

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!




మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హెూమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!











ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హెూమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హెూమ్ లోన్స్ చెల్లింపు అనేది ధీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ తీసుకునే ముందుకు సి బిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హెూమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హెూమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5


మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!

ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు.



అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

**20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:**

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

**మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?**

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హెూమ్‌పేజీలో "ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ "బెనిఫిషియరీ లిస్ట్ లేదా "నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

"గెట్ రిపోర్ట్ లేదా "గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం




ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళు ,, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు



భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

# నో కాస్ట్ ఈఎంఐ వల్ల లాభమా..? నష్టమా..? నిపుణులు చెప్పే అసలు సత్యాలివే..!




ప్రస్తుత రోజుల్లో చాలా బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ద్వారా వినియోగదారులకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. అయితే ప్రపంచంలో ఏ వ్యాపారి కూడా నష్టానికి వ్యాపారం చేయాలని అనుకోడు. ఇది చాలా ప్రాథమిక సూత్రం. కానీ ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకులు నో కాస్ట్ ఈఎంఐ రుణాలు ఎందుకు మంజూరు చేస్తున్నాయి? ఈ రుణాలు తీసుకోవడం వల్ల లాభమా? నష్టమా? అనే విషయాలు చాలా మందికి తెలియదు. నో-కాస్ట్ ఈఎంఐ స్కీమ్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్, రిఫ్రిజిరేటర్ వంటి గృహెూపకరణాలు ఎక్కువ మంది కొంటున్నారు. గృహెూపకరణాలకు ఒకేసారి ఎక్కువ సొమ్ము చెల్లించకుండా తక్కువ డౌన్ పేమెంట్‌తో వస్తువులను సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఎలాంటి అదనపు వడ్డీ లేకుండా నెలవారీ చెల్లింపులు చేయడానికి సౌకర్యవంతమైన ఎంపికగా చాలా మంది భావిస్తున్నారు. నో కాస్ట్ ఈఎంఐలు క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తారు కాబట్టి ఈ విధానం క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఈఎంఐ చెల్లింపులతో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈఎంఐ మిస్ అయితే వడ్డీ చెల్లించాల్సి రావడంతో పాటు మీ సిబిల్ స్కోర్ పడిపోయే ప్రమాదం ఉంది. అయితే చాలా వరకు నో కాస్ట్ ఈఎంఐకు పడే వడ్డీ వడ్డీని సాధారణంగా విక్రేత, ఓఈఎంలు లేదా ఫైనాన్సింగ్ భాగస్వామి సబ్సిడీ చేస్తారు లేదా ఉత్పత్తి ధరలో పొందుపరుస్తారు. చాలా మంది యువత కొత్తగా క్రెడిట్ కార్డు తీసుకుంటే నో కాస్ట్ ఈఎంఐ వైపు ఆకర్షితులవుతున్నారు. ఎందుకంటే క్రెడిట్ సులభంగా అందుబాటులో ఉండడంతో పాటు సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే క్రెడిట్ స్కోర్‌ను మెరుగు అవుతుంది. కొన్ని సందర్భాల్లో నో కాస్ట్ ఈఎంఐలు ప్రతికూలంగా మారవచ్చు. మీరు తరచుగా వివిధ ప్లాట్‌ఫామ్‌లలో నో-కాస్ట్ ఈఎంఐ ఎంపికలను ఉపయోగిస్తుంటే మీ క్రెడిట్ నివేదికలో మీకు అనేక ఓపెన్ లోన్ ఖాతాలు కనిపించవచ్చు. ఇది మీ క్రెడిట్ నివేదికలో మల్టీ ఓపెన్ క్రెడిట్ లోన్స్‌లా కనిపిస్తాయి. తద్వారా మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకుని నో కాస్ట్ ఈఎంఐ తీసుకుంటే లాభమని, ఈఎంఐ చెల్లింపు మిస్ అయితే మాత్రం చాలా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com